ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 15-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 345, నిజామాబాద్ పేజీలు : 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# నిర్విరామంగా..

## ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న ఆపరేషన్

### సొరంగంలోకి 30 హెచ్‌పీ లిక్విడ్ వాక్యూమ్ పంపు, ట్యాంక్



దోమలపెంట, మార్చి 14 : శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు చేపట్టిన సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. సహాయక చర్యలపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆధ్వర్యంలో వివిధ రెస్క్యూ బృందాలతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. గత నెల 22న ప్రమాదం జరిగిన నాటి నుంచి రెస్క్యూ బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. శుక్రవారం నాటికి 21 రోజులైనా ఇంకా ఏడుగురు కార్మికుల జాడ గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా ఉన్న డీ1, డీ2, ప్రాంతాల్లో రెస్క్యూ బృందాలు పనులు చేపడుతున్నాయి. టీబీఎం మిషన్ ఎర్త్ కట్టర్ ఉన్న ప్రాంతం పూర్తిగా 30 అడుగుల వరకు కూరుకుపోయింది. అక్కడి వరకు మనుషులు వెళ్లి పనులు చే యడం చాలా ప్రమాదకర ంగా ఉంది. ఇక్కడ టీబీఎంకు సంబంధించిన విడిభాగాలు కటింగ్ చేసి తొలగిస్తున్నారు. అక్కడ సిమెంట్ సెగ్మెంట్ కూడా పడిపోయే పరిస్థితి ఉన్నందున సింగరేణి గనుల్లో ఉపయోగించే టైగర్ క్లాగ్స్‌ను సపోర్టుగా చేసుకుంటూ తవ్వకాలు జరుపుతున్నారు. సొరంగంలో మనుషులు వెళ్లలేని ప్రమాదకమైన ప్రాంతాల్లో రోబోలతో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం హైదరాబాద్‌కు చెందిన అన్వి రోబోలను తెప్పించింది. కానీ ఇప్పటివరకు వాటి సేవలు అందుబాటులోకి రాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోలకు అనుసంధానంగా ప్రత్యేకంగా ఉపయోగించేందుకు 30 హెచ్‌పీ సామర్థ్యం గల పంపు మోటారు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మిషన్‌ను సొరంగంలోకి పంపారు. రోబోతో తవ్వకాలతో పనులు వేగంగా జరుగుతాయని, వాక్యూమ్ ట్యాంకు ద్వారా గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురద మట్టిని కన్వేయర్, బెల్ట్‌పై బయటకు తరలించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## మూడేళ్లలో సీతమ్మ సాగర్

# పూర్తవ్వాలి

### - నాలుగో పంప్‌హౌసను ఈ యేడు పూర్తి చేయాలి
### - అధికారులకు మంత్రులు ఉత్తమ్, తుమ్మల ఆదేశం

హైదరాబాద్, మార్చి 14 (ప్రజాకలం ప్రతినిధి): సీతమ్మ సాగర్(దుమ్ముగూడెం) బ్యారేజీ నిర్మాణాన్ని మూడేళ్లలోపు పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ బ్యారేజీ పూర్తయితే 500 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి జరుగుతుంద న్నారు. శుక్రవారం మంత్రి ఉత్తమ్ నివాసంలో సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్ష జరిగింది. భవిష్యత్‌లో కృష్ణా జలాలు తగ్గితే సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు స్థిరీకరణ.. సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తయితే పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి నీళ్లు చేరి.. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కూడా సీతారామ వరదాయినిగా మారుతుంద న్నారు. సీతారామ ప్రాజెక్టులో నాలుగో పంప్‌హౌస్



నిర్మాణాన్ని కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలని నిర్దేశించారు. ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం, కొత్తగూడెం కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్ణీత వ్యవధిలోగా పనులు చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. సీతారామ ఎత్తిపోతల పథకంలోని సత్తుపల్లి విభాగం పనులను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ఆదేశించారు.

# గ్రూప్-3 టాపర్లూ పురుషులే..

### టాప్-10లో ర్యాంకుల్లో 9 మంది వారే

**ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ.. 2,49,557 మంది జనరల్ ర్యాంకుల ప్రకటన**

**అత్యధిక మార్కులు 339 (75.38)తో ప్రథమ ర్యాంకు సాధించిన అర్జున్‌రెడ్డి**

**ఓఎంఆర్ షీట్లు నెల రోజులు ఆన్‌లైన్‌లో.. పారదర్శకంగా ప్రక్రియ: బుర్రా వెంకటేశం**

హైదరాబాద్, మార్చి 14 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పోటీ పరీక్షల ఫలితాల్లో పురుషుల హవా కొనసాగుతోంది. గ్రూప్-3 పరీక్ష ఫలితాల్లోనూ వారే టాపర్లుగా నిలిచారు. గతేడాది నవంబరు 17, 18వ తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా 2,67,921 మంది అన్ని (3) పేపర్లకు హాజరయ్యారు. వీరిలో 18,364 మందిని ఇన్‌వ్యాలీడ్‌గా ప్రకటించారు. మిగతా 2,49,557 మంది జనరల్ ర్యాంకింగ్ వివరాలను కమిషన్ విడుదల చేసింది. అలాగే టాప్-10 జనరల్ ర్యాంకులు, టాప్-10 మహిళా ర్యాంకులను విడుదల చేశారు. టాప్-10 జనరల్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది మంది పురుషులుండగా, ఒక్కరే మహిళ ఉన్నారు. మొత్తం 450 మార్కులకుగాను 339.239 (75.38 శాతం) మార్కులు సాధించి కుకునూరి అర్జున్‌రెడ్డి టాపర్‌గా నిలిచారు. గత జనవరిలో ఈ పరీక్ష ప్రిలిమనరీ కీ విడుదల చేయగా..




అందులో అభ్యర్థుల నుంచి స్వీకరించిన అభ్యంతరాలపై నిపుణుల అభిప్రాయాలు సేకరించామని టీజీపీఎస్సీ తెలిపింది. జనరల్ ర్యాంకింగ్స్ నుంచి అభ్యర్థులను ఎంపిక చేసి ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని కమిషన్ కార్యదర్శి పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించి..

# నిరసనలు తెలపడం హాస్యాస్పదం

ఉద్దేశపూర్వకంగానే స్పీకర్ పట్ల అనుచిత ప్రవర్తన
మంత్రి పొన్నం ప్రభాకర్
బీఆర్ఎస్‌కు దళితులంటే చిన్న చూపు: మల్లు రవి
కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తా అనడం విడ్డూరం: చామల



2లో

# హోలీ వేడుకల్లో గంజాయి కుల్ఫీ, బర్ఫీ

### - గంజాయితో చేసిన 100 కుల్ఫీలు, 72 బర్ఫీలు ధూల్‌పేటలో స్వాధీనం
### - ముత్తంగిలో 84 గంజాయి చాక్లెట్లు పట్టివేత

హైదరాబాద్, మార్చి 14 (ప్రజాకలం ప్రతినిధి): గంజాయి వ్యాపారులు జనాన్ని మత్తుకు బానిసలను చేసేందుకు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇన్నాళ్లూ హష్‌ఆయిల్, చాక్లెట్ల రూపంలో గంజాయిని విక్రయించిన ఆయా ముఠాలు.. ఇప్పుడు ఏకంగా గంజాయితో కుల్ఫీలు, బర్ఫీలను తయారు చేసి వాటిని గుట్టుగా జనంలోకి వదిలేస్తున్నాయి. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన హోలీ వేడుకల్లో ఈ గంజాయి కుల్ఫీ ఐస్‌క్రీములు, బర్ఫీల గుట్టు బయటపడింది. హోలీ వేడుకల ముసుగులో కొందరు మత్తు పదార్థాలను వినియోగిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ (స్టేట్ టాస్క్‌ఫోర్స్) పోలీసులు లోయర్ దూల్‌పేట్‌లోని మల్చిపురాలో జరిగిన హోలీ వేడుకలపై దాడి చేశారు. ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి నేతృత్వంలో దాడి చేసిన ఎక్సైజ్



పోలీసులు గంజాయి కలిపి తయారు చేసిన కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లు, బర్ఫీ మిఠాయిలను గుర్తించారు. బర్ఫీ స్వీట్లను సిల్వర్ పేపర్‌తో చుట్టి బంతుల్లా తయారు చేసి ఉండడాన్ని గమనించారు. గంజాయి కలిపిన 100 కుల్ఫీలు, 72 బర్ఫీలను ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. ఇక, సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి ఈ ఐస్‌క్రీమ్‌లను తయారు చేసి విక్రయిస్తున్నట్టు తేలడంతో అతనిపై కేసు నమోదు చేశారు. సత్యనారాయణ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఇక, గంజాయి కుల్ఫీలు, బర్ఫీలను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీవీ కమలాసన్‌రెడ్డి అభినందించారు. కాగా, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలోని ఓ ఇంట్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మెదక్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది శుక్రవారం సాయంత్రం దాడి చేసి పట్టుకున్నారు. అతని నుంచి 465 గ్రాముల బరువున్న 84 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అంచనా. ఈ గంజాయి చాక్లెట్ల విక్రయానికి సంబంధించి బిహార్‌కు చెందిన నితీషకుమార్ (25)ను అరెస్టు చేశారు. ముత్తంగిలోని ఓ హోటల్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్న నితీష్ కుమార్ బిహార్ నుంచి గంజాయి చాక్లెట్లు తెప్పించి స్థానికంగా విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది.

## మా సిఫారసు

# లేఖలు తీసుకోవాలి

### - లేకుంటే ప్రజా ప్రతినిధులందరం తిరుమల వస్తాం
### - బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు




తిరుమల, మార్చి 14 : "తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం మా సిఫారసు లేఖలు తీసుకోకుంటే తెలంగాణ ప్రజా ప్రతినిధులందరం కలిసి ఒక రోజు తిరుమలకు వస్తాం. టీటీడీ ఏం చేస్తుందో ఆ రోజు చూసుకుంటాం. తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల సిఫారసు లేఖలను రేపటి నుంచి తీసుకోవాలి" అని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులు పంపిస్తున్న లేఖలను ఫిబ్రవరి 1 నుంచి తీసుకుంటామని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని.. అయితే మార్చి వచ్చినా స్పందన లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 294 మంది ఎమ్మెల్యేల లేఖలను తీసుకున్న టీటీడీ.. ప్రస్తుతం 153 మందికి మాత్రమే పరిమితం కావడం బాధాకరమన్నారు. సీఎం ఆదేశించినా, బోర్డు తీర్మానం చేసినా తమ సిఫారసు లేఖలను తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై వెంటనే టీటీడీ బోర్డు అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తిపై సీఎం చంద్రబాబు కూడా స్పందించాలన్నారు.

**ప్రభుత్వం అంగీకరించినా స్పందన లేదు: ఆది శ్రీనివాస్**

శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి రాసిన లేఖకు ఏపీ సీఎం చంద్రబాబు స్పందించి.. అంగీకారం తెలిపినప్పటికీ టీటీడీ అధికార యంత్రాంగం తమ లేఖలను తీసుకోవడం లేదని తెలంగాణ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలను తీసుకునేలా టీటీడీ చైర్మన్, ఈవో స్పందించాలన్నారు.

### నాగారంలోని ఆ 50 ఎకరాలు

# భూదాన్ భూములు కావు



హైదరాబాద్, మార్చి 14 (ప్రజాకలం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నెంబర్ 181లో ఉన్న 50 ఎకరాల భూములపై మరో వివాదం తలెత్తింది. అవి భూదాన్ యజ్ఞబోర్డు భూములే అని కాంపిటెంట్ అథారిటీ కం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలయింది. ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్స్, ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీధర్‌రెడ్డి ఈ పిటిషన్ వేశారు. అవి ప్రస్తుతం భూదాన్ భూములు కావని, వాటిపై గతంలో లావాదేవీలు జరిపి, ఇప్పుడు ఎలా వెనక్కి తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. భూదానం ద్వారా వచ్చిన భూములను వ్యవసాయం కోసం ఇస్తారని, అవి వారసులకు వెళ్తాయే తప్ప ఇతరులకు బదిలీచేయడానికి వీల్లేదని పేర్కొంది. వివాదంలో ఉన్న భూముల్లో ఇతరత్రా లావాదేవీలు జరిపేందుకు ప్రభుత్వమే అనుమతి ఇచ్చి.. ఇప్పుడు వెనక్కి తీసుకుంటామని చెప్పడాన్ని పిటిషనర్ ప్రశ్నిస్తున్నారని తెలిపింది.

### ఫాంహౌస్‌ను గతంలోనే లీజుకు ఇచ్చా..

# కోడి పందేల గురించి తెలియదు

### పోలీసుల విచారణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

మొయినాబాద్ మార్చి14: ఫాంహౌస్‌లో కోడి పందేలు, క్యాసినో నిర్వహించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డిని మొయినాబాద్ పోలీసులు విచారించారు. పోలీస స్టేషన్‌లో సుమారు నాలుగున్నర గంటల పాటు వివిధ అంశాలపై ఎమ్మెల్సీని ప్రశ్నించి వివరాలు రాబట్టే ప్రయత్నం చేశారు. అయితే తన ఫాంహౌసను గతంలోనే లీజుకిచ్చినట్లు.. అక్కడ కోడి పందేల గురించి తనకు తెలియదని ఆయన పోలీసులకు చెప్పారు. ఫిబ్రవరి 11న తోల్‌కట్టలోని ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి ఫాంహౌసలో కోడిపందేలు నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి 61 మందిని పట్టుకొని, 84 కోళ్లను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో పోలీసులు శ్రీనివాసరెడ్డికి రెండోసారి నోటీసులు ఇవ్వగా ఆయన శుక్రవారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరయ్యారు. 'నా ఫాంహౌస్ వ్యవహారాలన్నీ మేనల్లుడు జ్ఞాన్‌దేవ్‌రెడ్డి చూసుకునే



వారు. అయితే జ్ఞాన్‌దేవ్‌రెడ్డి ఆ భూమిని రమేశ్‌కుమార్‌రెడ్డికి కొన్నాళ్ల కింద కౌలుకు ఇచ్చాడు.. ఆ రమేశ్‌కుమార్‌రెడ్డి దాన్ని వెంకటపతి రాజుకు లీజుకు ఇచ్చాడు. ఈ విషయం నాకు తెలియదు. కోడి పందేల ఘటన జరిగిన రోజే జ్ఞాన్‌దేవ్‌రెడ్డి చెప్పాడు' అని శ్రీనివాసరెడ్డి పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే లీజు డాక్యుమెంట్లు చూపించమని పోలీసులు అడగ్గా గతంలోనే తన న్యాయవాదితో పంపానని, ఇప్పుడు మాత్రం తేలేదని శ్రీనివాసరెడ్డి చెప్పారు.



2లో

**15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్పు**

# 1,50,000

**తొలి ఏడాది పాలనలో తీసుకున్నది లక్షా 24 వేల కోట్లు**

**స్వయంగా శాసనమండలికి వెల్లడించిన ప్రభుత్వం**

# గ్రూప్-3 టాపర్లూ పురుషులే..

మొదటి పేజీ తరువాయి...

కాగా, గ్రూప్-3 పరీక్ష, సమాధాన పత్రాల పరిశీలన, ఫలితాల వెల్లడిని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. పరీక్ష రాసిన అభ్యర్థుల మాస్టర్ క్వశ్చన్ పేపర్‌తోపాటు ఓఎంఆర్ షీట్లను వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ఉంచామని, వీటిని ఏప్రిల్ 12 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అన్నారు. వెబ్‌సైట్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే కార్యాలయ పనివేళల్లో ఫోన్ 040-23542185, 23542187 నంబర్లలో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

**గ్రూప్-2లో 18వ ర్యాంకు.. గ్రూప్-3లో టాపర్**

పాపన్నపేట: గ్రూప్-3 ఫలితాల్లో 339.239 మార్కులతో టాపర్‌గా నిలిచిన కుకునూరి అర్జున్‌రెడ్డి.. ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లోనూ 18వ ర్యాంకు సాధించారు. తండ్రి నరేందర్‌రెడ్డి గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తుండగా.. అర్జున్‌రెడ్డి అదే గ్రంథాలయంలో పరీక్షలకు సన్నద్ధమయ్యారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన అర్జున్‌రెడ్డి పదో తగరతి వరకు మెదక్‌లోని సరస్వతీ శిశుమందిర్‌లో చదివారు. ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో, 2013లో బీటెక్ పూర్తి చేశారు. 2014లో వీఆర్వో ఉద్యోగానికి ఎంపికయ్యారు. పదోన్నతి పొందిన ఆయన ప్రస్తుతం మెదక్ కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. కాగా, చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలని ఉందని, ఆ మేరకే గ్రూప్స్ వైపు అడుగులు వేశానని అర్జున్‌రెడ్డి తెలిపారు. సివిల్స్‌లో విజయం సాధించడమే లక్ష్యమన్నారు.

**7వ ర్యాంకు చంద్రకాంత్.. 5వ ఉద్యోగం!**

శంకర్‌పల్లి/సిద్దిపేట కల్చరల్: రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతుబిడ్డ ఒగ్గు చంద్రకాంత్ గ్రూప్-3 ఫలితాల్లో 7వర్యాంకు సాధించారు. చంద్రకాంత్ ఇప్పటికే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గ్రూప్-2, గ్రూప్-4 ఫలితాలు రెండింట్లోనూ 27వ ర్యాంకు సాధించిన చంద్రకాంత్.. జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మూడవ ర్యాంకర్‌గా నిలిచారు. తాజాగా గ్రూప్-3లో ర్యాంకుతో వరుసగా ఐదో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఇదిలా ఉండగా.. సిద్దిపేటకు చెందిన వడ్లకొండ సచిన్ గ్రూప్-3 ఫలితాల్లో 317 మార్కులతో 23వ ర్యాంకు సాధించారు. ఇప్పటికే ఆయన గ్రూప్-2 ఫలితాల్లో 2వ ర్యాంకుతో సత్తా చాటారు.

**మళ్లీ మెరిసిన గిరిజన ఆణిముత్యం**

మహేశ్వరం: టీజీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షల్లో వరుసగా నాలుగోసారి సత్తా చాటాడు ఓ సామాన్య గిరిజన యువకుడు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన దేవేందర్‌నాయక్.. గ్రూప్-3 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 63వ ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో రెండో ర్యాంకు సాధించారు. ఇప్పటికే గ్రూప్-4లో ఉద్యోగం సాధించి శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల నిర్వహిస్తున్న దేవేందర్‌నాయక్ ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 433 మార్కులు సాదించారు. గ్రూప్-2 పలితాల్లో 171వ ర్యాంకు పొందారు.

# కాలుష్యానికి కేరాఫ్‌గా దేశం మారుతోందా?



న్యూఢిల్లీ : దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా.. దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం. ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహాట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత్‌లోని 13 కాలుష్య నగరాలు

బైర్నీహాట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.

ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.

ముల్లన్‌పూర్ (పంజాబ్)

ఫరీదాబాద్ (హర్యానా)

లోనీ(ఉత్తరప్రదేశ్)

న్యూఢిల్లీ

గురుగ్రామ్(హర్యానా)

గంగానగర్(రాజస్థాన్)

గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)

భివాడీ(రాజస్థాన్)

ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)

హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)

నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊూ సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

కాలుష్యానికి కారణాలు..

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:

వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.

పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.

పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.

నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.

వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహాట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించి.. నిరసనలు తెలపడం హాస్యాస్పదం

**ఉద్దేశపూర్వకంగానే స్పీకర్ పట్ల అనుచిత ప్రవర్తన**

**మంత్రి పొన్నం ప్రభాకర్**


**బీఆర్ఎస్‌కు దళితులంటే చిన్న చూపు: మల్లు రవి**

**కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తా అనడం విడ్డూరం: చామల**



హైదరాబాద్, మార్చి 14: శాసన సభాపతిని అవమానించి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారే.. మళ్లీ ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని నిరసనలు తెలపడం హాస్యాస్పదంగా ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. చట్ట సభకు అధిపతి అయిన స్పీకర్‌ను గౌరవించకుండా.. 'సభ మీ ఒక్కడిది కాదు' అని సభ్యుడు మాట్లాడటం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. స్పీకర్ దళితుడని ఆ విధంగా మాట్లాడుతున్నారా..? అని ప్రశ్నించారు. సభ సంప్రదాయాలు, విలువల గురించి తెలిసిన బీఆర్ఎస్ నాయకత్వం సైతం జగదీశ్‌రెడ్డి చేసింది తప్పు అని చెప్పలేదంటే.. వారంతా ఉద్దేశపూర్వకంగా చేశారని స్పష్టంగా అర్థమవుతోందని పేర్కొన్నారు. ఇదే సభలో గతంలో శాసన మండలి చైర్మన్‌పై కాగితాలు విసిరేశారనే కారణంతో ఇద్దరు సభ్యులను బర్తరఫ్ చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది మరచిపోయారా..? అని బీఆర్ఎస్ నేతలను పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అవమానించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచీ దళితులను చిన్నచూపు చూస్తోందని శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. తెలంగాణకు తొలి సీఎంగా దళితుడిని చేస్తాని చెప్పిన కేసీఆర్.. ఆ తర్వాత తానే సీఎం అయ్యాడన్నారు. ఆనాడు దళితుడైన రాజయ్యను డిప్యూటీ సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేసి అవమానించాడని, దళిత ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభ్యత్వాన్నీ రద్దు చేశారని గుర్తు చేశారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌కు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేసే దాకా ఆమరణ దీక్ష చేస్తానంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'దళిత నాయకత్వం పట్ల కేసీఆర్, కేటీఆర్‌ల ఆలోచనా విధానాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఉద్యమ కాలం నుంచీ ఇప్పటిదాకా దళితులను బీఆర్ఎస్ నాయకత్వం వంచిస్తూనే ఉంది. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌తో బీఆర్ఎస్ వారికి విస్కీలో సోడా మిస్ అయినంత పనైంది. ఇంకెవరిపైనైనా వేటు వేస్తే వారికి ఇంత బాధ ఉండకపోయేది. సాయంత్రం కార్యక్రమాలు ఎట్లా నడిపించాలో వారికి అర్థమవుతలేదు' అంటూ ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాని మోదీ సర్కారు ఎందుకు గద్దె దిగడం లేదంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించారు.

# ఆర్టిఫిషియల్ హార్ట్ తో 100 రోజులు



న్యూఢిల్లీ : వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడలేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఆఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకడం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఆఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.

# 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్పు 1,50,000

## - తొలి ఏడాది పాలనలో తీసుకున్నది లక్షా 24 వేల కోట్లు
## - స్వయంగా శాసనమండలికి వెల్లడించిన ప్రభుత్వం

హైదరాబాద్, మార్చి 14: ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. గత సమావేశాల్లో ఇదే అంశంపై ప్రభుత్వం మీద బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విరుచుకుపడగా, డిప్యూటీ సీఎం భట్టి అంతే ధాటిగా ఎదురుదాడి చేసి, ప్రభుత్వ వాదన వినిపించారు. ఈసారి కూడా అప్పులపైనే విపక్షాలు ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గత బుధవారం సీఎస్పీ సమావేశంలో కూడా అప్పులపై శ్వేతపత్రం ఇద్దామా? అని అధికార పార్టీ నేతలు చర్చించారు. ఇలాంటి తరుణంలో తమ ఏడాది పాలనలో ఏకంగా లక్షా 24 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది.



1.24 లక్షల కోట్లు 2024 నవంబరు 30 వరకు చేసిన అప్పు. ఆ తర్వాత డిసెంబరులో 13,909 కోట్లు, 2025 సంవత్సరంలో జనవరి 1 నుంచి మార్చి 11 వరకు చేసిన మరో 14,800 కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. అంటే, రాష్ట్ర ప్రభుత్వ మార్చి వరకు గత 15 నెలల్లో తీసుకున్న అప్పు లక్షా 52 వేల కోట్లు దాటినట్లే భావించాల్సి వస్తోంది. ఇందులో ఎఫ్ఆర్‌బీఎం పరిమితులకు లోబడి తెచ్చిన బడ్జెట్ అప్పులతోపాటు కార్పొరేషన్ల పేర గ్యారెంటీ అప్పులు, గ్యారెంటీలు లేకుండా తెచ్చిన అప్పులు ఉన్నాయి. గత శాసనసభ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వచ్చినపుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెచ్చిన అప్పులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాత అప్పుల కిస్తీలు, వడ్డీలకే చెల్లించాల్సి వస్తోందని, వాటికి తోడు కాంట్రాక్టర్ల పాత బిల్లులను చెల్లించాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క బదులిచ్చారు. 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. అప్పటివరకు ఉన్న అప్పుల భారం రూ.6,71,757 కోట్లని తేల్చింది. వాటికితోడు ఉద్యోగులకు సంబంధించి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్లియర్ చేయాలంటే మరో రూ.40,154 కోట్లు అవసరమని శ్వేతపత్రంలో వెల్లడించింది. ఇలా 2023 డిసెంబరు 20 నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, చెల్లించాల్సిన బిల్లుల మొత్తం కలిపి రూ.7,11,911 కోట్లుగా నిర్ధారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అప్పుల దూకుడు కొనసాగింది. మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగుల జీత భత్యాల చెల్లింపులు, పాత అప్పుల వడ్డీల చెల్లింపుల కోసం అప్పులు తెస్తున్నారు. కార్పొరేషన్ల పేర బడ్జెట్ ఆవల తీసుకుంటున్న అప్పులు కూడా భారీగానే ఉన్నాయి. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ద్వారా సేకరించిన అప్పు రూ.10 వేల కోట్లను మొత్తం ప్రభుత్వమే వినియోగించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పెడుతున్న ఖర్చు రూ.22,500 కోట్ల వరకు ఉంటే, వస్తున్న ఆదాయం, తెస్తున్న అప్పులు కలిపినా రూ.18 వేల కోట్లు దాటడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే పలు వేదికల మీద చెప్పారు. అంటే ప్రతి నెలా రూ.4,500 కోట్ల మేర ఆర్థిక లోటు ఏర్పడుతోంది. దీనిని పూడ్చుకొనే ప్రయత్నంలో భాగంగా భూములను తనఖా పెట్టి, కార్పొరేషన్లకు గ్యారెంటీలు ఇచ్చి అప్పులు తెస్తున్నారు. వాటికితోడు కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు అప్పు కోసం అభ్యర్థిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాలను పునర్ వ్యవస్థీకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కవిత ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో 2023 డిసెంబరు 7 నుంచి 2024 నవంబరు 30 వరకు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రూ.52,118 కోట్ల అప్పు తీసుకున్నామని వెల్లడించింది. కార్పొరేషన్లు తీసుకున్న అప్పులు మరో రూ.61,991 కోట్లు ఉన్నాయని, ఎలాంటి గ్యారెంటీలు లేకుండా మరో రూ.10 వేల కోట్లను కూడా కార్పొరేషన్లు తీసుకున్నాయని వివరించింది. అంటే, రూ.1.24 లక్షల కోట్లన్నమాట. అయితే, ఏఏ కార్పొరేషన్లు ఎంతెంత తీసుకున్నాయన్న వివరాలు మాత్రం వెల్లడించలేదు. పౌర సరఫరాల సంస్థ వంటి కార్పొరేషన్లు ఏటా ధాన్యం సేకరణకు అప్పు తీసుకోవడం, అమ్మిన తర్వాత తిరిగి చెల్లించడం సాధారణంగా జరిగేదే.

# సాగు నీటి కోసం మధురా నగర్ చౌరస్తాలో రైతుల ధర్నా..

## - రైతుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు
## - రైతులకు మద్దతు తెలిపేందుకు బయలు దేరిన మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేసిన పోలీసులు



చొప్పదండి : 'ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి. నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదు' అంటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కిన రైతులు..కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు. ఈ దర్నాలో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు వంద మందికి పైగా రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాగునీటి కోసం ఆందోళనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్భంధం చేసారు. నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకుప్రయత్నించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు. ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు. నీళ్లు వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న రైతుల ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.

**నిరసన తెలిపేందుకు వెళితే అరెస్టు చేస్తారా**

**- చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

ముందుచూపు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని, కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పట్టిస్తున్నాడని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఈ సందర్భంగా మండిపడ్డారు. పదేండ్లుగా నీటి కరువును చూడలేదని, జలాశయాల్లో నీరు ఉన్నా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు అంటూ మండిపడ్డారు. ఎండిన పంటలకు తక్షణమే ఎకరాకు 20 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రోజున రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చివరి ఆయకట్టు వరకు నీరు ఇస్తా అని ప్రగల్బాలు పలికాడని, ఈ రోజు అడిగితే రైతులను దాబాయిస్తున్నాడనిమండిపడ్డాడు. నువ్వు మేడిపల్లి సత్యం కాదని మేడిపల్లి అసత్యం అని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రైతులను దాబాయించడం కాదని గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు అబద్దాలతో కాలం గడుపుతోందని విమర్శించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే తరిమితరిమి కొట్టే దుస్థితి తెచ్చుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హెూలీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

**- 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థుల హెూలీ సంబరాలు**



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : మెట్ పల్లి లో పదవ తరగతి ( 1992-93 ) పూర్వ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి (1992-93) బ్యాచ్ వారు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హెూలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అత్యంతం హెూలీ వేడుకతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్మీయ మిత్రులు, పూర్వ విద్యార్థులు మహమ్మద్ ఆజీమ్, సుధాకర్, సంతోష్, హరి ప్రసాద్, వెంకటేష్, భుమేశ్వర్, సత్యనారాయణ, వేణుగోపాల్, పుల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో ఘనంగా హెూలీ వేడుకలు



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : పట్టణంలో శుక్రవారం హెూలీ సందర్భంగా ప్రజలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయులు ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య, గంగా ప్రసాద్ ,జనార్ధన్, సుధాకర్,రమేశ్,విజయ్ సేను,వెంకటరత్నం, శ్యాంసుందర్, లింగారెడ్డి, నాగరాజు,రవీందర్, నరేశ్, ఆనంద్,రాజేందర్,రమేశ్,భూమ నాయక్, మల్లేశ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా హెులీ పండుగ సంబరాలు



రుద్రంగి, మార్చి 14, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో హెులీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బడితండా గ్రామంలో చిన్నపెద్దలు కామ దహనం సందర్భంగా కోలాటాలు వేస్తూ ఆటలు పాటలు పాడుతూ సంస్కృతిక నృత్యాలు చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని హెులీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలోని చిన్నారులు, పెద్దలు, మహిళలు సంబరంగా రంగులు జల్లుకుంటు హెులీ సంబరాల్లో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. ప్రజలందరూ సంతోషంగా హెులీ పండుగ వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ హెులీ రాంగోలి ప్రతి ఒక్కరి జీవితంలో రంగుల మాయంగా మరి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎంను కించపరుస్తూ సోషల్ మీడియా పోస్టుల పై చర్యలు తీసుకోవాలి


**- మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఎన్ ఎస్ యూ ఐ నాయకుల ఫిర్యాదు**

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :: సి యం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక కొందరు బి ఆర్ ఎస్ వి నాయకులు సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్‌వీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్వర్యంలో మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్కుల విజయ్ పటేల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోల్కం శివ,మెట్పల్లి టౌన్ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీం,మెట్‌పల్లి మండల ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు ఆల్గోట్ సాయికుమార్ తదితరులు పాల్గొనారు.



# చి'వరి'కి టాంకర్లతో నీళ్ళు

### నానా అవస్థలు పడుతున్న రైతులు





రుద్రంగి, మార్చి 14, (ప్రజాకలం ప్రతినిధి)

భూగర్భ జలాలు రోజు రోజుకు పడిపోవడంతో వరి పంటను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పరిధిలోని కొచ్చెగుట్ట తండా కు చెందిన గుగులోత్ రేనా అనే మహిళ రైతు పంటను కాపాడుకునేందుకు టాంకర్ల ద్వారా నీరు పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు కూడ అంతంత మాత్రమే కురువగా దీనికి తోడు సూరమ్మ చెరువు ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చెరువులోని నీటిని తీసివేయగా ఆ ప్రాంత రైతులకు తీవ్రంగా నీటి కొరత ఏర్పండింది. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పైర్లు కండ్ల ఎదుటే పంట ఎండిపోతుండటంతో రైతు గుండె తట్టుకోలేకపోతోంది. ఇంకొద్ది రోజులైతే గట్టెక్కుతామనుకుంటే బోర్లు మొత్తానికే బంద్ కావడంతో రైతులు తల్లడిల్లుతున్నారు. పైరును కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

**రోజుకు పది టాంకర్ల నీళ్ళు పోస్తున్నం**

**- గుగులోత్ రేణ, మహిళా రైతు, కొచ్చెగుట్ట తండా**

ఇరువై రోజుల నుండి రోజుకు పది టాంకర్ల నీళు ్ళ పోస్తున్నం, ఒక్కొక్క టాంకర్ కు రూ. 5 వందలు తీసుకుంటున్నరు. మూడు ఎకరాల వరి పంట ఎండిపోతుంది. సూరమ్మ చెరువులో నీళ్ళు ప్రాజెక్టు కడుతమని తీసేసింద్రు, అచ్చయ్య కుంట చెరువు, సూరమ్మ చెరువులో నీళ్ళు లేకపోవడం వల్లనే భూగర్భ జలాలు అడుగంటి బోర్లల్లో



నీళ్ళు లేకుండా పోయినయి, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చె పరిస్థితి లేదు, దయచేసి ప్రభుత్వం ఆదుకోవాలే.

# కమనీయం రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### ఓడిబియ్యం సమర్పించిన మహిళలు

### అలయ మండపం లో స్వామివారికి పంచామృత అభిషేకాలు

### యజ్ఞ పుర్ణహృతి చేసిన అర్చకులు

### అలయం లో బలిహరణ వేడుకలు,స్వామి వారి పల్లకి సేవ

### అలయ కమిటీ, అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### స్వామి వారికి ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్న భక్తులు








ఇబ్రహీంపట్నం మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి)

మండలం లోని వేములకుర్తి గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హెూలి కి ముడు రోజుల ముందు నుండి ప్రారంభమైయి. అంగ రంగ వైభవంగా జరుగుతాయి. శుక్రవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యణం ఎర్పాట్లు చేయగా ఖానపుర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి నరసింహమూర్తి చార్యులు ల కరకములచే స్వామి వారి కళ్యణం జరిగింది. ముడు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి చేశారు. అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజాబజంత్రిలతో ఎదుర్కొంటూ మండపంలో పంచామృత అభిషేకం నిర్వహించి వేదమంతుడు చరణ మధ్య , కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యణం నిర్వహించారు. కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించు కున్నారు. దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వర స్వామి వారిని భక్తులులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న , మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ,మాజీ ఎంపిటిసి లు దేశెట్టి మమత,పెంట లక్ష్మీ, అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజి నవిన్ చార్యులు ,మంత్రరాజం శ్రీహరి చార్యులు,నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి,నాంపల్లి వెంకటాద్రి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ ,పోతరాజు శివరాజం,దేశెట్టి రాజరెడ్డిఅలయకమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్,కోశాధికారి గుడ్ల శ్రీధర్,కత్రోజి సాయికృష్ణ ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరే వినయ్, తొపారపు ప్రభాకర్,రౌతు నర్సయ్య,సున్నం బుమన్న,దొనికెన గంగన్నదాసరి రాజు,రాసమల్ల లక్ష్మి రాజం,పాతర్ల రెడ్డి, సుంకిసాల ధర్మగౌడ్,మగ్గిడి గంగారాం,బుక్య దత్తద్రి,బండమీద బుచ్చన్న భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో ఘనంగా హెులీ వేడుకలు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో హెూలీ సంబరాల నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్పల్లి కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్



జడ్జి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ హెూలీ పండుగ అంటే కులమతాలకు అతీతంగా సంబరంగా జరుపుకునే వేడుకలని తెలిపారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు హెూలీ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, సిహెచ్ ఆనంద్ గౌడ్, వెంకట నరసయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, ఉజ్జల శ్రీనివాస్, వెంకటస్వామి, జగన్, మహేశ్, గంగాధర్ లతోపాటు పలు న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రూపు 1 ఫలితాల్లో ప్రతిభ

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో భాగంగా మెట్పల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బత్తుల శంకర్ కుమార్తె స్వప్న గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్రంలో 251 ర్యాంక్ స్థానాన్ని, గ్రూప్ 3 లో 46 ర్యాంక్ ను సాధించింది. గ్రూప్ 4 లో రెవెన్యూ డిపార్ట్మెంట్లో, జూనియర్ అసిస్టెంట్ గా ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## అంబరంటిన హెూలీ వేడుకలు



గొల్లపెల్లి మార్చి 14 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండల కేంద్రము తో పాటు అన్ని గ్రామాలలో హెూలీ వేడుకలు అంబరాన్నంటాయి. హెూలీ లాంటి ప్రకృతికి మానవ సంబంధాలకు ప్రాముఖ్యత ఇచ్చేలా రూపొందాయి. ఈ పండుగ వేడుకలలో యువకులు,యువతులు, మహిళలలు,పిల్లలు నృత్యాలు చేస్తూ హెూలీ వేడుకలలో పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకోవడం శుభాకాంక్షలు తెలుపుకోవడం .రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ డ్యాన్సులతో బందువులతో కలిసి అనందగా గడపడంతో హెూలీ వేడుకలలో పాతవిభేదాలు మరిచి కొత్త స్నేహాన్ని కి బాటలు వేయాలని కోరుకున్నారు.పొన్నం భావని, గొల్లపెల్లి జమున , గొల్లపెల్లి కీరత్నన దీక్షిత,శ్వేత,కవిత,శైలజ,శంకరవ్వ ,కళావతి ,ఆయన్ష్ , ఆకాంక్ష ,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు



మంగపేట మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలో బీజేపీ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో హెూలీ వేడుక సంబరాలు ఘనంగా జరుపుకున్నారు బీజేపీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అమావాస్య మొదటి రోజు నుండి మొగోళ్ళ కొలలాట ఆడవారి చప్పట్లు ఆటలు పాటలతో కాముని పున్నంతో కామున్ని అగ్నిలో కాల్చి చెడులను వదిలి మంచి అలవాట్లు పెంచుకోవాలని పకృతి అటవీ తల్లి ఆకురాల్చుకొని పచ్చని ఆకులతో రంగు రంగులతో ముస్తాబు అయ్యింది అనే దానికి నిదర్శనం అటవీ పూలు మోదుగు గోగు పూలు తీసుకు వచ్చి ఉడకపెట్టి వచ్చే రంగుల్ని తెల్లవారితే చిన్నా పెద్ద తేడా లేకుండా ఒక్కరి మీద ఒక్కరు అనురాగంతో ఆప్యాయత తో పలకరింపుతో ఈ సంవత్సరం అంతా సరైన సమయాల్లో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతుల జీవితాల్లో రంగు రంగుల వెలుగులు నింపాలని ఇట్లనే రంగు రంగులతో నవ్వుతూనే ఆనందంగా ఉండాలని పూసుకునే రంగుల పండుగే రంగేళి హెూలీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల రాంకీ బీజేవైఎం మండల అధ్యక్షులు గుండు రాజేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ కమలాకర్ కర్రీ శ్రీనివాసరావు సాధనపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం

**- శ్రీవారికి పట్టు వస్త్రాలు, చందన సుగంధ హారాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి...**

ములుగు జిల్లా (నూగూరు వెంకటాపురం) మార్చి 14 (ప్రజాకలం ప్రతినిధి)

శ్రీ వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం ఆయన నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని కళ్యాణానికి హాజరు కావడం తనకు ఎంతోసంతోషంగా ఉందన్నారు స్వామి వారిపై ఉన్నభక్తితో వెంకటేశ్వరునికళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలుచందన సుగంధ హారాలు సమర్పించినట్లు తెలిపారు సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్ధించినట్లు సాంబశివరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఇ.ఓ శ్రవణం సత్యనారాయణ అజయ్ పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు కాగా ఈ సంవత్సరం స్వామివారి కళ్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు.



ప్రజాకలం

శనివారం, మార్చి 15, 2025


# మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లు పడుతుంది. చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది. చైనా-భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు. అందుకే, డ్రాగన్-ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్-చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు. ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా-భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు. అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా-భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది. ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్-చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది. తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది. చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి-సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా-చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారీఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. అమెరికన్ వ్యాపారాలు, వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే, చైనా వస్తువులపై అమెరికా విధించే సుంకాలు వల్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గడానికి దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి, ఈ పరిస్థితుల్లో చైనాకు మరో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ సహకారాన్ని డ్రాగన్ కంట్రీ కోరకుంటుంది. అమెరికా, చైనాల మధ్య టారిఫ్ వార్ నడిచినప్పుడు భారత్ భారీగా లాభపడింది. ట్రంప్ మొదటి పదవీ కాలంలో చైనాపై సుంకాలు పెంచిన తర్వాత? భారత్ నుండి అమెరికాకు ఎగుమతులు పెరిగాయి. ఆ సమయంలో అమెరికాకు ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ నాలుగో అతిపెద్ద లబ్ధిదారుగా నిలిచింది. అలాగే, ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించడంతో మరోసారి యూఎస్ ప్రత్నమ్నాయ సరఫరాదారుల కోసం చూస్తుంది. భారత్‌పై కూడా ట్రంప్ పరస్పర సుంకాలు విధించడం.. ఏప్రిల్ నుండి అవి అమల్లోకి వస్తుండగా.. భారత్ తెలివైన స్టెప్ తీసుకుంది. అమెరికా, భారత్ మధ్య ఫ్రీ ట్రేడ్‌ను తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే, ఇరు దేశాల మధ్య వాణిజ్యంలో సుంకాలు నామమాత్రంగా ఉంటాయి. దీనితో ఇప్పుడు ట్రంప్ కూడా భారత్ వైపు మొగ్గారు. ఈ పరిణామంతో భారత్ అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత మెరుగ్గా నడుస్తాయి. ఇది కచ్చితంగా చైనా ఆర్థిక వ్యవస్థకు నష్టమనే చెప్పాలి. ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయంతో ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే, అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైతే.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన ఈ రెండు దేశాలపైనే కాకుండా, ప్రపంచ దేశాలపైనా తీవ్ర ప్రభావం పడనుంది. ఈ తరుణంలో.. చైనా భారత్‌ను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తోంది. అమెరికాతో చెడినప్పటికీ.. భారత్‌తో వాణిజ్యాన్ని నడిపే విధంగా వ్యూహాలు రచిస్తోంది. ఎందుకంటే, భారతదేశంలో చైనా యాప్‌లు నిషేధానికి గురైనప్పటికీ.. సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు వచ్చినప్పటికీ.. భారత్, చైనా మధ్య వాణిజ్యం లాభసాటిగానే సాగింది. ఇటీవల భారతదేశంతో చైనా ద్వైపాక్షిక వాణిజ్య గణాంకాలను చూస్తే.. 2021 నుండి 2022 వరకు, సుమారు వి130 బిలియన్ల వాణిజ్యం జరిగింది. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 44 శాతం ఎక్కువ. అలాగే, చైనాకు భారతదేశం ఎగుమతులు కూడా 202-21లో ఉన్న వి17.51 బిలియన్లతో పోల్చుకుంటే.. 2021-22 నాటికి వి26.46 బిలియన్లుగా పెరిగాయి. ఇక, ఒక దేశం ఎగుమతి ప్రధాన దేశంగా ఉండాలంటే.. అది దిగుమతి ప్రధాన దేశంగా కూడా ఉండాలి. దాని ధర కారణంగా చైనా భారతదేశానికి అత్యంత ముఖ్యమైన దిగుమతి వనరు. కాబట్టి, చైనాకు భారత్ అవసరం ఉంది. మరి, చైనా కొత్త బాణీ ఈ బంధాన్ని ఎక్కడ వరకూ తీసుకెళ్తుందో.. ఎప్పటిలాగే, మధ్యలో వదిలేస్తుందో చూడాలి.

## వైభవంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



రుద్రంగి, మార్చి 14, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణ ఘట్టం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటి సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో
# ఘనంగా హోలీ సంబరాలు



గోదావరిఖని, మార్చి 14: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హోలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహోలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిపి ఎ.బాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



గోదావరిఖని,మార్చి 14:(ప్రజాకలం ప్రతినిధి) రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన నాయకులు మోతె రవికాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మంథని శ్రావణ్ జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంథని శ్రావణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా ఎదిగిందని,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సామాన్యులు కూడా రాజకీయాల్లో రాణించగలరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీ ఉప ముఖ్యమంత్రిగా మరియు కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని,తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుత రాజకీయ ఆలోచనలకు భిన్నంగా సామాన్యుడు సైతం రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలరు అని నిరూపించారు. రబ్బరు చెప్పులు వేసుకున్న యువతని రాజకీయాలకు తీసుకొచ్చి,యువతకు రాజకీయాల్లో ఆసక్తి పెంచారని మంథని శ్రావణ్ అన్నారు. జనసేన పార్టీ శ్రేణులకు 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల ఉపాధ్యక్షుడు మోతె రవికాంత్,ఉపాధ్యక్షుడు చెట్టి రాజశేఖర్, నాయకులు షంషీర్,జూల నవీన్,మనోజ్, రామచందర్,నరేష్,మనోజ్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన మాజీ సింగరేణి కార్మికుడు నముండ్ల లక్ష్మయ్య..



గోదావరిఖని, మార్చి 14: (ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం అల్లీపూర్(రేగడి మద్దికుంట)గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు నముండ్ల లక్ష్మయ్య మంగళవారం సాయంత్రం అదృశ్యమయ్యాడు. వివరాల్లోకి వెళ్ళితే గోదావరిఖని పట్టణం లోని సింగరేణి సంస్థ 7 ఎల్.ఈ.పి బొగ్గు గనిలో పని చేస్తు 2013 లో పదవి విరమణ పొందాడు. పదవి విరమణ అనంతరం సొంతూరు అల్లీపూర్ లో స్థిరపడ్డాడు ఇటీవల అతని భార్య మరణించడం తో అల్లీపూర్ నుండి కమాన్ పూర్ మండలం లోని రొంపికుంట గ్రామంలో తన కూతురు పులిపాక పుష్ప ఇంటికి పది హేను రోజుల క్రితం వచ్చాడు. మార్చి 11న మంగళవారం సాయంత్రం 4:00 గంటల ప్రాంతం లో ఎవరికీ చెప్పకుండా ఏటో వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు కమాన్ పూర్ పోలీస్ లకు పిర్యాదు చేశారు. అతని ఆచూకీ తెలిసిన వారు. ఈ నెంబర్ 8712656523 కు సమాచారం అందించాలని కమాన్ పూర్ ఎస్సై తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల నెంబర్ 7981756443, 7989574705 ల లో కూడా సంప్రదించాలని కోరారు.

## ప్రజాపాలన కాదు నియంతృత్వ పాలన
### - ఎమ్మెల్యే సస్పెన్షన్‌ను ఖండిస్తూ బీఆర్ఎస్ ధర్నా



పెద్దపల్లి,మార్చి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఇది ప్రజాపాలన కాదు,నియంతృత్వ పాలన అని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు,పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,ఎలిగేడు బీఆర్ఎస్ నాయకులు తానిపర్తి మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని,ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ విషయాలపై అసెంబ్లీలో ప్రశ్నించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,డైవర్షన్ రాజకీయాలు చేస్తూ,అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి,ఇప్పుడు ప్రజలను ప్రశ్నిస్తే కేసులు,అరెస్టులు,సస్పెన్షన్లకు పాల్పడుతోందని ఆరోపించారు. మహిళలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000 ఎక్కడ అని వారు ప్రశ్నించారు. కేసీఆర్ సాధించిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని,రాబోయే రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చి అభివృద్ధిని కొనసాగిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. రైతులు పంటలకు నీరు లేక ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగుల హోలీతో జూలపల్లి ఎస్సీ కాలనీ సందడి



జూలపల్లి,మార్చి 14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. మాజీ యూత్ కాంగ్రెస్ నాయకుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో కాలనీ వాసులు రంగులు చల్లుకుంటూ హోలీ పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని,రంగుల వెలుగులను నింపాలని,ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ వేడుకలో మాజీ వార్డు సభ్యుడు మానుమండ్ల సంపత్,కుల పెద్దలు నెరువట్ల సాగర్,నెరువట్ల ఆనంద్, మోదుపల్లి భూమయ్య,ఎదుల్ల మల్లేశం,మోదుపల్లి గంగయ్య,నెరువట్ల మల్లయ్య, మల్యాల రాకేష్,మానుమండ్ల మల్లేశం,నెరువట్ల రాజు, నెరువట్ల శేఖర్,మానుమండ్ల అంజయ్య, న్యాతరి అశోక్,నెరువట్ల నరేష్,మోదుపల్లి శంకర్,మానుమండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో
## ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు
### - ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



ఇబ్రహీంపట్నం మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని వేములకుర్తి అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణ మహోత్సవం నిర్వహించగా ప్రత్యేక పూజ కార్యక్రమంలలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సౌడల కమలాకర్, న్యాయవాదులు అలాల శంకర్, జిల్లపల్లి రాందాస్, కాంగ్రెస్ పార్టీ సేవా జిల్లా అధ్యక్షుడు అందె మారుతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, యమాపూర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న పలు పార్టీలకు చెందిన నాయకులు వ్యాపారవేత్తలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రం, శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుడత సుదర్శన్ దుంగేరి కిరణ్ కొంపెల్లి రాజయ్య బైండ్ల శ్రీకాంత్ గ్రామ అభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాలు




ఇబ్రహీంపట్నం మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గోదురు గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళావేదిక వద్ద గ్రామస్తులు పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగురంగుల కలర్స్ తో హోలీ సంబరాలు జరుపుకున్నారు మెట్పల్లి పట్టణంలో శుక్రవారం హోలీ సందర్భంగా ప్రజలు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి ఉపాధ్యక్షుడు తడసిన ప్రవీణ్ క్యాషియర్ రాధారపు రాజు రైటర్ వల్ల కొండ శ్రీధర్ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామం లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం
### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ఎండపల్లి, మార్చి 14 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో శుక్రవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం లో భాగంగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది అలాగే దేవాలయానికి వంటశాల గది సీసీ రోడ్డు వేయుటకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎమ్మెస్ డి గురువారెడ్డి డి రాజి రెడ్డి చంద్రారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్ ఏఎంసి వైస్ చైర్మన్ గోల తిరుపతి డైరెక్టర్ సింగతి శ్రీనివాస్ గూడా రామ్ రెడ్డి వెంకటస్వామి ప్రసాద్ శ్రీనివాస జల్లెల్ల నరేష్ సింగతి మహేష్ తనుగుల నవీన్ సంజీవ్ మన్నె జితేందర్ శ్రీనివాస్ మన్నే సురేష్ గుమ్మడి శ్రీహరి సలాది రూపేష్ పవన్ యూత్ సభ్యులు నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ పండుగని ఘనంగా నిర్వహించుకోవడం అవాయితిగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నడికుడ పెద్ద సాయన్న, కోశాధికారి చిట్యాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వెల్లుల్ల సతీశ్,సంఘ సభ్యులు రాసమళ్ళ శ్రీహరి, సమ్మెట రాజేశ్, కొదురుపాక శంకర్, చిట్యాల శంకర్, పగడాల శేఖర్, రాచకొండ రాము, రాచకొండ భూమయ్య, చిట్యాల చంద్రం, దేవేందర్ సదానందం సురేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో ఘనంగా హెూలీ వేడుకలు



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :పట్టణంలో హెూలీ వేడుకలు శుక్రవారంనాడు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ వేడుకలను పురస్కరించుకొని పట్టణమంతా రంగులమయంగా మారింది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు కాలనీలో మహిళలు ఉదయం నుండే పోటాపోటీగా ఒకరినొకరు రంగులు చల్లుకొని ఆనందంలో మునిగితేలారు.

## మెట్ పల్లి సర్కిల్ ఆఫీస్ లో ఘనంగా హెూలీ వేడుకలు



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 14 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : హెూలీ పండగ సందర్భంగా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో అధికారులు, సిబ్బంది ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. సీఐ కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బంది సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ లను కలసి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామలకు బస్సు నడపాలని వినతి



గొల్లపెల్లి మార్చి 14 ప్రజ కలం ప్రతినిధి గొల్లపెల్లి మండలంలో వెంగళాపూర్ ,నందిపల్లి , లక్ష్మీపురం ,రాపల్లి ,మల్లన్న పెట్ ,శంకరావుపేట గ్రామాలకు బస్సు నడపాలని వెంగళాపూర్ మాజీ సర్పంచ్ బల భక్తుల కిషన్ కోరారు. డాయల్ ఫోన్ ఇన్ కార్యక్రమంలోజగిత్యాల డిపో మేనేజర్ కు గ్రామాలకు బస్సు నడపాలని కోరారు .ప్రజలు జిల్లా కు వెళ్ళడానికి ఇబ్బంది అవుతుందని ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఉదయం,సాయంత్రం బస్సు నడపాలని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండ చూడాలని ఆర్టీసీ కి కూడా తగిన లాభాలు వస్తాయని విద్యార్థులకు,మహిళలకూ ఇబ్బంది జరగకుండా చూడాలని మాజీ సర్పంచ్ కోరారు

## పెద్దపల్లిలో హెూలీ సంబరాలు

### - మాజీ ఎమ్మెల్యే...బీజేపీ జిల్లా అధ్యక్షుల సందడి



పెద్దపల్లి,మార్చి14:(ప్రజాకరం జిల్లా ప్రతినిధి )పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హెూలీ పండుగను ప్రజలు,నాయకులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రంగులు చల్లుకుంటూ, డ్యాన్సులు చేస్తూ ప్రజలు హెూలీ సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ హెూలీ పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాన్ని,రంగులను నింపాలని ఆకాంక్షించారు. అందరూ కలిసిమెలిసి, ఆనందంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హెూలీ సంబరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని డ్యాన్సులు చేశారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంగులే... హే.. రంగులు...!!

వికారాబాద్ జిల్లా మార్చి 14(ప్రజాకలం ప్రతినిధి ) హెూలీ పేరు వింటేనే రంగుల ప్రపంచం కళ్ల ముందు కదలాడుతుంది. వసంత శోభతో ప్రకృతి పులకించే వేళ,చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా హెూలీ రంగుల్లో మునిగి తేలుతోంది. ఈ పండుగ పేద, ధనిక, చిన్న, పెద్ద అనే భేదం లేకుండా అందరినీ ఒక్కటి చేస్తుంది.మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా హెూలీ సంబరాలు జరిగినాయి.ఒకరికొకరు రంగులు పూసుకుంటూ కేరింతలతోకోడిగుడ్లు,టమాటలు కొట్టుకుంటూఉల్లాసంగా గడుపినారు. గుల్లాతో ఒకరిపై ఒకరు రంగులు విసురుకుంటున్నారు. చిన్నా,పెద్ద మహిళలు, యువతీ, యువకులు అందరూ డ్యాన్సులతో హెూరెత్తించారు. అక్నాపూర్ గ్రామంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.గురువారం రాత్రి హనుమాన్ మందిరం వద్ద కాముని దహనం నిర్వహించారు. ఉదయం నుండి యువకులు తమ తోటి మిత్రులతో,కలసి ఆనందంగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. యువకులతో పాటు చిన్న పెద్ద, ఆడ మగ తేడా లేకుండా ఆనందంగా పండగ నిర్వహించుకున్నారు.



# అగ్నిప్రమాదంలో ఇస్త్రీ దుకాణం దగ్ధం

### - నిరుపేద రజక కుటుంబానికి తీరని నష్టం

పెద్దపల్లి,మార్చి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలోని భూమి నగర్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పక్కన ఎలబోతారం రమేష్ కు చెందిన ఇస్త్రీ దుకాణంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే,ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి క్షణాల్లో దుకాణమంతా వ్యాపించాయి.సమాచారం అందుకున్న ఎస్సై మల్లేషం,విద్యుత్ శాఖ ఏఈ చంద్రగిరి శ్రీనివాస్ అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.నిరుపేద రజకుడైన ఎలబోతారం రమేష్,ఈ ఇస్త్రీ దుకాణం ద్వారానే తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.రోజువారీ పనిలో భాగంగా ఉదయం దుకాణం తెరిచి,మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లారు.తిరిగి వచ్చి షట్టర్ తెరవగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారి సహాయంతో పోలీసులకు,అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.వారు వెంటనే స్పందించి మంటలను ఆర్పేశారు.అప్పటికే దుకాణంలోని విలువైన





బాధితుడు ఎలా బోతారం రమేష్

బట్టలు,ఫర్నిచర్ అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో రూ. 70వేల వరకు ఆస్తి నష్టపోయిన రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

# కోలాటం భలే..భలే..

### లోక్యతండాలో "హెూలి" సంబురం షూరు

### ఆకట్టుకున్న బంజారుల కోలాటం - పాల్గొన్న వేలాది మంది బంజారులు



పాలేరు మార్చి 14(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం లోక్యతండా, జక్కుల్ తండాలో మూడు రోజుల హెూలి సంబురాలు ప్రారంభమైయ్యాయి. బంజారుల పెద్ద గేరియా, కారోబార్ ఇద్దరు హెూలి వేడుకలను దప్పు దరువేసి ప్రారంభించారు. గ్రామ నాయకులు మాజీ జడ్పీటీసీ వడ్డియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డియా సెట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, శ్రీనివాస్, రాజు నాయక్, శ్రీను నాయక్ మరికొంతమంది పెద్దలు హెూలి వేడుకలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం సాయంత్రం లోక్యతండా, జక్కుల్ తండాలో కోలాటం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఆకట్టుకున్న కోలాటం, నృత్యాలు..**

రెండు తండాల్లో ప్రారంభమైన బజారుల కోలాటం చూపరులను ఆకట్టుకుంటుంది. బంజారా సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా కోలాటం చేస్తూ బంజారులు సందడి చేశారు. లోక్యతండా, జక్కుల్ తండాలోని చౌరస్తాలో కోలాటమాడారు. వందలాది మంది యువతీ, పెద్దలు, చిన్నారులు అందరు కలిసి బంజారా ఆటపాటలతో చెర్రా అంటూ కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ కోలాటానికి రాష్ట్ర నలుమూలల నుంచి బంధువులు, స్నేహితులు వచ్చి తిలకించారు. మహిళలు బంజారా నృత్యాలు చేశారు. ఆటా పాటలతో సందడి చేశారు. యువత కేరింతలు కొట్టారు. ఎంతో సందడిగా సాగింది..

**జక్కుల్ తండాలో సందడే సందడి..**


లోక్యతండా పంచాయతీ పరిధిలోని జక్కుల్ తండాలో హెూలి సంబురాలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఎంతో సందడిగా కోలాటం కార్యక్రమం జరిగింది. యువకులు డ్యాన్సులతో సందడి చేశారు. మహిళలు డ్యాన్సులతో సందడి చేశారు.

# వైభవంగా శ్రీ తిరుపతమ్మ,గోపయ్య స్వామి కల్యాణం

### - తరలివచ్చి కనులారా తిలకించిన వందలాది మంది భక్తులు..

పాలేరు మార్చి 14(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం ధర్మ తండా సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ– గోపయ్య స్వామి కల్యాణం వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది పౌర్ణమి రోజున శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ వారి బృందం రంగాఛాలజీ, సందీప్ స్వామి, కోయిల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. ముందుగా గణపతి పూజ, గౌరీ పూజ చేసిన అర్చకులు జీలకర బెల్లం అనంతరం స్వామివారికి కళ్యాణ నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పీటలపై కుర్చోని స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని భక్తులు మాజీ సర్పంచ్ పీపీల



బిక్షం దంపతులు మరియు తండా లోని ప్రజలు దేవాలయ కమిటీ సెంబర్లు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎండలు మండుతున్నం దున మంచి నీటి సౌకర్యం తో పాటు భారీగా టెంట్లు వేశారు. కల్యాణం అనంతరం గిరిజనులు నృత్యాలు చేశారు. భక్తి పాటలకు డ్యాన్స్ లు వేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణ నిర్వాహకులు వడ్డియా లచ్చిరాం, జర్పుల వీరన్న, జర్పుల భద్రు, చెరుకుపల్లి వీరయ్య, జర్పుల బీక్యా, జర్పుల భద్రు, కిరణ్మయి, జర్పుల కృష్ణ–గోజీ, జర్పుల ధర్మ–సరిత, జర్పుల బిక్షం– ప్రమీళా, వస్రాయా శంకర్–అరుణ, కొమ్ము మల్లయ్య– వీరమ్మ దంపతులు పీటలపై కుర్చున్నారు. జర్పుల బిక్షం, జర్పుల ధర్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహెూత్సవం

### స్వామి వారి కళ్యాణానికి పోటెత్తిన భక్తులు - ఆలయకమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక: మార్చి 14 : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం పరిధిలోని వెంకట రెడ్డి పేట, గుండాల గ్రామాలలో వెలసి వున్న శ్రీ వేంకటేశ్వరున్ని దేవాలయాలలో కళ్యాణం వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటరెడ్డి పేట దేవాలయం లో ఆలయ అర్చకులు శ్రీనివాసన్ చార్యులు,అలగే భద్రాచలం రఘు పుంగవ చార్యులు, రాజా గోపాల్ చార్యులు, అర్చకుల పర్యవేక్షణ లో శ్రీ వేంకటేశ్వరస్వామి అలివేలు మంగతాయారు వారి యొక్క తిరు కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా కనుల పండుగగా అర్చకులు స్వామివారికి కళ్యాణం శుక్రవారం నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు ను దేవస్థానం వారు సమర్పించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి పలువురు పుర ప్రముఖులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులకు అర్జంకి వెంకన్న





బాబు,భద్రాచలం కూరగాయల వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ.ఎస్సై ఆదేశాలతో పోలీస్ వారు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి లక్ష్మి కుమార్,జూనియర్ అసిస్టెంట్ సాయి బాబు, గండి పోచమ్మ అమ్మవారి దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,వెంకన్న దొర ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేసి, భక్తులకు మంచినీటి నీ , అందించడం జరిగింది.

## అనంతగిరి మండల కేంద్రంలో ఘనంగా హెూలీ వేడుకలు



అనంతగిరి మండలం మార్చి 14 (ప్రజా కలం) అనంతగిరి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో అనంతగిరి గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మారేపల్లి చార్లెస్ మాట్లాడుతూ హెూలీ పండుగ కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ ఈ పండుగ వసంత ఋతువు ప్రారంభం అని ఈ పండుగను రంగులతో జరుపుకొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారి జీవితాన్ని రంగుల మయం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అనంతగిరి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారేపల్లి చార్లెస్ నకిరికంటి ఉదయ్ చిన్నం బాబు చంటి లోకేష్ సందీప్ చిన్నం గోపి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థిని విద్యార్థులతో రంగుల హరివిల్లుగా

## మారిన శ్రీ వికాస్ హై స్కూల్

### వ్యవస్థాపకులు జి కృష్ణ కుమార్ యాదవ్



(నందిగామ మార్చ్ 14 ప్రజా కలం ప్రతినిధి)

నందిగామ మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్ళ గా కొనసాగుతున్న శ్రీ వికాస్ హై స్కూల్ విద్యాసంస్థలో విద్య కొనసాగిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యాబుద్ధులతోపాటు భారతీయ హిందూ సంస్కృతిని నేర్పించేదిశలో గురువుల పాత్ర ఎంతో గొప్పది. ఎన్నో విలువలతో కూడిన బడి ఒక దేవాలయం . మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అని అంటారు అలాంటి గురువుల ఆధ్వర్యంలో విద్యార్థులు రంగుల బసంతిని ఎంతో కోలాహలంతో ఘనంగా జరుపుకున్నారు విద్యార్థినీ విద్యార్థులు రంగుల బసంతి సంబరాలని అంబరాన్ని అందేలా ఎంతో ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు గురువులు పాల్గొన్నారు.

## రంగుల హెూలీతో జీవితాలు సంబురాలమయం



(నందిగామ మార్చ్ 14 ప్రజాకలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలో హెూలీ సంబరాల రంగుల హరివిల్లు ఎంతో ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకని తన ప్రియ మిత్రులతో నందిగామ ముఖ్య కూడలి గాంధీ చౌరస్తాలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి నరసింహ వారి ప్రియ మిత్రులు గొల్ల వెంకటయ్య , ధారలింగం. సోమ సురేష్ గుప్తా. ప్రభయ్య, కావలి నరసింహ, ఏ కుల వెంకటయ్య, కృపానందం , తో కలిసి ఈ సంవత్సరం హెూలీ పండుగని ఎంతో ఘనంగా ఆనంద సంతోషాలతో జరుపుకున్నారు ఈ రంగుల వాతావరణం ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని అందించిందని తెలియజేసుకున్నారు.

## ఏ ఐ యం స్కూల్ లో హెూలీ సంబరాలు

ప్రజాకలం ప్రతినిధి పాల్వంచ మార్చి 14:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ ఏ ఐ యం స్కూల్లో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్య, క్రీడలతో పాటు తెలుగు సంస్కృతీ సంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించే విధంగా జరిగాయి. హెూలీ వేడుకలకు విద్యార్థినీ విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ వేడుకగా నిర్వహించారు. భక్త ప్రహ్లాద చరిత్రలోని హెూలికా వృత్తాంతాన్ని, హెూలీ పండుగ యొక్క ప్రాధాన్యత ను విద్యార్థులకు ఉపాధ్యాయులు సవివరంగా తెలియజేసారు. ఈ వేడుకలు ఏ ఐ యం ప్రిన్సిపాల్ రెంటల. నాగభూషణం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## హెూలీ పండుగ సందర్బంగా బాటసారులకు బట్టర్ మిల్క్ వితరణ చేసిన గాలిపెల్లి కుమార్.

హైదరాబాద్, మార్చి 114 (ప్రజాకలం ప్రతినిధి): హెూలీ పండుగను పురస్కరించుకొని వేసవి లో పయనించే బాటసారులకు దాహన్ని తీర్చే ప్రయత్నం గా సామాజిక సేవకుడు గాలిపెల్లి కుమార్ శుక్రవారం కరీంనగర్ లో స్థానిక ప్రజలకు, బాటసారులకు బట్టర్ మిల్క్ పంపిణీ చేసారు. సామజిక సేవా కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు తనవంతు సేవలను సమాజానికి అందిస్తున్న గాలిపెల్లి కుమార్ ని పలువురు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ మంచి విజయం సాధించిన సందర్భంగా విజయానికి ప్రత్యేకగా నిర్వహించుకునే హెూలీ పండుగ మహెూత్సవాన్ని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని, ఈ రంగుల హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగుల హరివిల్లులా వెలసిల్లాలని కోరారు.

## భిక్కనూరులో ఘనంగా హెూలీ వేడుకలు...

ఎల్లారెడ్డి మార్చ్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో శుక్రవారం హెూలీ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు.



గురువారం రాత్రి గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద కామ దహనాన్ని నిర్వహించారు. అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన కామ దహనం వద్ద పలు రకాల పూజలు చేశారు. అనంతరం కామ దహన అగ్నిగుండం చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పురుషులు, మహిళలు, యువకులు, చిన్నారులు రకరకాల రంగులు ఒకరికొకరు చల్లుకుంటూ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా యువత రంగులు చల్లుకునేందుకు ఒకరిపై ఒకరు పోటీ పడ్డారు. దీంతో ఎటు చూసినా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సింగం శశికాంత్

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చ్ 14. యుక్త వయసులోనే గుండెపోటుతో వికలాంగుడైన బొడ్డు భాస్కర్ మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు భాస్కర్ గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెఱుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి, 5,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బొడ్డు భాస్కర్ గతంలోనే రోడ్డు ప్రమాదానికి గురై ఎడమకాలు తీసివేయడం జరిగిందని అప్పటినుంచి వికలాంగుడైన భాస్కర్ కుటుంబ సభ్యుల మీద ఆధారపడి జీవిస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో భాస్కర్ మరణించడం చాలా బాధాకరణం. భాస్కర్ కు భార్య లావణ్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. అసలే పేద కుటుంబం ముగ్గురు చిన్న పిల్లలను పోషించడం లావణ్యకు తలకు మించిన భారంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, కొంగరి శ్రీనివాస్, మాసాన్ పల్లి యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు లాల్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ పండగ సంబరాలు

వనస్థలిపురం,మార్చి 14(ప్రజా కలం): మార్వాడి లు శుక్రవారం వనస్థలిపురం లోని కర్నాటి గార్డెన్స్ లో బాబులాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు లాల్ మాట్లాడుతూ.. మార్వాడీలు హెూలీ పండుగను చాలా ఆనందంగా, వైభవంగా జరుపుకుంటారని. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మరియు ఉత్తర భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లో నివసించే మార్వాడీ సమాజం హెూలీని సంప్రదాయ పద్ధతిలో ఉత్సాహంగా పాటిస్తుంది. మార్వాడీ సమాజంలో హెూలీ పండుగ విధానం గురించి వారు వివరించారు.

**హెూలికా దహన్ (హెూలీ కిందిరాత్రి)**

హెూలీ పండుగను ప్రారంభించే ముందు రాత్రి హెూలికా దహన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గులాల్ (రంగులు), కంకణాలు, నెయ్యి, కట్టెలను ఉపయోగించి హెూలికాదహన్ చేస్తారు. ఇది చెడ్డదాన్ని నాశనం చేసి, మంచి శక్తులను ఆహ్వానించే సూచికగా భావిస్తారు.

**రంగుల హెూలీ (దూళేటీ/ధులండి)**

హెూలీ పండుగ రోజు, మార్వాడీలు రంగులతో ఒకరినొకరు తాకుతూ ఆనందంగా హెూలీ జరుపుకుంటారు. సహజమైన గులాల్ మరియు అబ్బీర్ (పసుపు, కుంకుమ రంగులు) వాడటానికి ప్రాధాన్యత ఇస్తారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులతో కలిసి ఉత్సాహంగా రంగులు చల్లుకుంటారు.

**సంగీతం & నృత్యం**

రాజస్థానీ మార్వాడీ గీతాలు, గేర్వా (పారంపరిక మార్వాడీ హెూలీ పాటలు) పాడుతూ, నృత్యం చేస్తారు. డోలక్, మృదంగం వాద్యాలతో సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**భోజనం & ప్రత్యేక వంటకాలు**

హెూలీ సందర్భంగా ఘుజియా (మిఠాయి), దాల్ కచోరి, ఫేణీ, బఠీ చోకా వంటి మార్వాడీ వంటకాలు తయారు చేస్తారు. థండాయి (బాదం, కేశర్, రోస్ ఎస్సెన్స్, మరియు భంగ్ కలిపిన పానీయం) తాగడం సంప్రదాయంగా ఉంటుంది.

**స్నేహ పూర్వక వాతావరణం**

కుటుంబ సభ్యులు పెద్దలను ఆశీర్వదించుకుంటారు. బంధువుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తారు.

**ప్రత్యేకతలు**

రాజస్థాన్‌లోని ప్రముఖ మార్వాడీ ప్రాంతాల్లో, హెూలీ వేడుకలు రాజకీయ సంప్రదాయంలో నిర్వహిస్తారు. కొన్ని మార్వాడీ కుటుంబాలు హెూలీ సమయంలో దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు. భంగ్, మిఠాయిలతో పాటు సంప్రదాయ కుస్తీ పోటీలు, వేడుకలు కూడా నిర్వహిస్తారు. ఈ విధంగా, మార్వాడీ సమాజం హెూలీ పండుగను ఎంతో ఆనందంగా, కుటుంబ సమేతంగా జరుపుకుంటుంది.

## సమాధానం చెప్పలేకే సస్పెండ్ చేస్తున్నారు

### జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం సిగ్గుచేటు....

### కొండపాక మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు: నూనె కుమార్



గజ్వేల్ నియోజకవర్గం:14 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి) ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజా గొంతుక మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం సిగ్గుచేటని బిఆర్ ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి నేడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంలో హామీలు నెరవేర్చకున్నా నెరవేర్చినట్టు గవర్నర్ నోట తప్పుడు ప్రసంగం చేయించినందుకు పది సంవత్సరాలు మంత్రిగా పని చేసినటువంటి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం సమాధానం చెప్పలేక సస్పెండ్ చేయడం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటని, రాష్ట్రానికి ఒక దిక్సూచిగా ఉండాల్సినటువంటి గవర్నర్ చేతనే అబద్ధపు ప్రసంగాలు చేయించడం చూస్తుంటే స్థాయిని దిగజార్చుకునే విధంగా ఉన్నదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలు చెప్తే నమ్మి ప్రజలు ఓట్లేసినట్టు, నేడు కూడా గవర్నర్ ప్రసంగంలో అబద్ధపు మాటలతో చెప్పిస్తే ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సరైన సమాధానం చెప్పలేక మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం చూస్తుంటే తెలంగాణ సమాజం ఈ కాంగ్రెస్ నాయకులను, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి సిగ్గుపడుతుందని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యులు అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నారని, సమాధానం చెప్పలేక ఇలాగే సస్పెండ్ చేస్తామంటే తెలంగాణ సమాజం చేతులు ముడుచుకొని కూర్చోదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అంటే తెలంగాణ సమాజాన్ని తెలంగాణ ప్రజలను కించపరచడమే అని అన్నారు. గత శాసనసభలో పద్మ దేవేందర్ రెడ్డి డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సందర్భంలో మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ ఎమ్మెల్యే ఆనాడు డిప్యూటీ స్పీకర్ను కించపరిస్తే కూడా ఆ మహిళా ఎమ్మెల్యే పట్ల ఎలాంటి కఠిన చర్య కూడా తీసుకోలేదు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు ప్రజల కోసం ప్రశ్నిస్తే, కంగారు పడుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు కపట నాటకాలతో శాసనసభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి నాటకాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేదే లేదని హెచ్చరించారు. మీకు దమ్ముంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు ప్రజల కోసం అడిగే సమస్యలకు పరిష్కారం కోసం ఆలోచించండి లేదంటే తప్పు ఒప్పుకొని గద్దె దిగండి. కానీ నేడు అధికారంలో ఉన్నాం కదా అనే అహంకారంతో చట్టాన్ని చేతిలోకి తీసుకొని బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుల మీద మీ ఇష్టం ఉన్నట్టు మీరు మీ అధికార దాహాన్ని ప్రదర్శిస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను గ్రామాల్లో తిరగనిచ్చే పరిస్థితి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మరియు మంత్రులు వెంటనే జగదీశ్వర్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీకి క్షమాపణ చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో యావత్ తెలంగాణ సమాజం మిమ్ములను గద్దె దించేదాకా నిద్రపోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సోషల్ మీడియా కొండపాక మండల అధ్యక్షుడు పాతకోటి లింగం, గౌడ సంఘం జిల్లా నాయకులు సాదుపల్లి కనకసేన గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ముగ్ధమ్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా హెూలీ సంబరాలు

కూకట్ పల్లి, మార్చి 14, ప్రజా కలం ప్రతినిధి: హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస్ కాలనీలోని బిఎంఆర్ రెసిడెన్సీలో హెూలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. డీజే పాటలు సంస్కృతిగా నృత్యాలతో వేడుకలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం లో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి, చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.





## ఘనంగా హెూలీ ఉత్సాహాలలో పాల్గొన్న యువత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 14. హెూలీ పండుగ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హెూలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే రసాయనిక రంగులను చాలావరకు నిషేధించారు. కేవలం ప్రకృతి సహజ రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం. అలాగే రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి ఎస్సీ కాలనీలో యువత పెద్ద ఎత్తున హెూలీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రంగుల పండుగ హెూలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై, కుటుంబ సభ్యుల, బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగ. ఈహెూహెూలీ పండుగ సందర్భంగా రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో, సంతోషంతో గడుపుతూంటారు. ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత రుతువుకు స్వాగత సన్నాహమేహెూహెూలీ పండుగ. హెూలీ పండుగహెూ పెద్ద వాళ్ళకు భక్తిని పంచుతూ, చిన్నారులకు, యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను పంచిపెడుతోంది. కాబట్టి ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటారు.

## హెూలీ వేడుకల్లో పాల్గొన్న పోలీసులు...


ఎల్లారెడ్డి మార్చ్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన హెూలీ వేడుకల్లో పోలీసులు ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు. స్థానిక డిఎస్పి శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐ మహేష్ లు తమ సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులను పులుముకొని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ హెూలీ వేడుకలు జరుపుకున్న పోలీసులు అనంతరం సిఐ, ఎస్ఐ ల ఆధ్వర్యంలో డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి డిఎస్పీ శ్రీనివాసులకు రంగులు పూసి, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజు విధి నిర్వహణలో భాగంగా బిజీగా ఉండే పోలీసులు శుక్రవారం హెూలీ పండుగను ఉత్సాహంగా ఆనందంగా జరుపుకోవడం కనిపించింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, పోలీసు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హెూంగార్డులు పాల్గొన్నారు.



## గజ్వేల్ లో ఘనంగా హెూలీ సంబరాలు

### పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్:14 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్




సమీకృత మార్కెట్లో ఆయన హెూలీ సంబరాలు ప్రారంభించగా, పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెూలీ సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నట్లు స్పష్టం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుండగా, గజ్వేల్ ప్రజలు, కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హెూలీ పండగ గజ్వేల్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరు సత్యనారాయణ, నక్క రేగొండ గౌడ్, రామచంద్ర చారి, నాయకులు జహీర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, నేత నాగరాజు, సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యానికి కేరాఫ్‌గా దేశం మారుతోందా?

న్యూఢిల్లీ : దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా.. దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం.



ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత్‌లోని 13 కాలుష్య నగరాలు

బైర్నీహట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.

ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.

ముల్లన్‌పూర్ (పంజాబ్)

ఫరీదాబాద్ (హర్యానా)

లోనీ(ఉత్తరప్రదేశ్)

న్యూఢిల్లీ

గురుగ్రామ్(హర్యానా)

గంగానగర్(రాజస్థాన్)

గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)

భివాడీ(రాజస్థాన్)

ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)

హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)

నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊూ సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

కాలుష్యానికి కారణాలు..

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:

వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.

పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.

పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.

నిర్మాణ ధూళి: వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.

వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ఆర్టిఫిషియల్ హార్ట్ తో 100 రోజులు

న్యూఢిల్లీ : వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడలేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఆఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఆఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి



సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.

# సాగు నీటి కోసం మధురా నగర్ చౌరస్తాలో రైతుల ధర్నా..

## - రైతుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

## - రైతులకు మద్దతు తెలిపేందుకు బయలు దేరిన మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేసిన పోలీసులు




చొప్పదండి : 'ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి. నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదు' అంటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కిన రైతులు..కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు. ఈ దర్నాలో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు వంద మందికి పైగా రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాగునీటి కోసం ఆందోళనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్భంధం చేసారు.నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకుప్రయత్నించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు.ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు.నీళ్లు వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ధర్నాలో పాల్గొన్న రైతుల ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.

**నిరసన తెలిపేందుకు వెళితే అరెస్టు చేస్తారా**

**- చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

ముందుచూపు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని, కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పట్టిస్తున్నాడని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఈ సందర్భంగా మండిపడ్డారు.పదేండ్లుగా నీటి కరువును చూడలేదని, జలాశయాల్లో నీరు ఉన్నా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు అంటూ మండిపడ్డారు.ఎండిన పంటలకు తక్షణమే ఎకరాకు 20 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రోజున రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చివరి ఆయకట్టు వరకు నీరు ఇస్తా అని ప్రగల్బాలు పలికాడని,ఈ రోజు అడిగితే రైతులను దాబాయిస్తున్నాడనిమండిపడ్డాడు.నువ్వు మేడిపల్లి సత్యం కాదని మేడిపల్లి అసత్యం అని ఎద్దేవ చేశారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రైతులను దాబాయించడం కాదని గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు.త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.కాంగ్రెస్ సర్కారు అబద్దాలతో కాలం గడుపుతోందని విమర్శించారు.రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే తరిమితరిమి కొట్టే దుస్థితి తెచ్చుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజకీయాల్లో వందశాతం సక్సెస్ రేట్

పిఠాపురం : పవన్ కళ్యాణ్.. నిన్నటి వరకు నిలకడ లేని మనిషి.. సరైన ఆలోచన లేని నాయకుడు.. రాజకీయాల్లో రాణించలేడంటూ మాటలు పడ్డ వ్యక్తి.. అది గతం.. ప్రస్తుతం సీన్ మారింది. నేడు ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ రియల్ హీరో. అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం నిలబడిన వ్యక్తి.. ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం పోరాడిన వ్యక్తి.. నిన్నటివరకు హేళన చేసిన నాయకులే ఆయన రాజకీయ చాతుర్యానికి జై కొడుతున్న పరిస్థితి. ఎంతోమంది ఎన్ని విమర్శలు చేసినా కుంగిపోకుండా ముందుకు సాగిన నాయకుడు పవన్ కళ్యాణ్. 175 అసెంబ్లీ స్థానాలున్న ఏపీలో జనసేన 21 స్థానాల్లో పోటీచేసింది. పవన్ కళ్యాణ్ తక్కువ సీట్లు తీసుకున్నారంటూ ఎంతోమంది ఎగతాళి చేసినా.. రాష్ట్రభవిష్యత్తు కంటే తనకు ఎమ్మెల్యే సీట్లు ముఖ్యం కాదంటూ అన్ని విమర్శలను తిప్పికొట్టారు. జనసేన 21 స్థానాల్లో కనీసం 10 కూడా గెలవదంటూ వైసీపీ హేళన చేసింది. పవన్‌కళ్యాణ్‌ను పిఠాపురంలో ఓడించేందుకు ఎన్నో కుట్రలు పన్నారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ మాత్రం తన లక్ష్యం కోసం ముందుకు కదిలారు. దీంతో వైసీపీకి ఏపీలో నామరూపాలు లేకుండా చేయడంలో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. అసెంబ్లీలో అడుగుపెట్టలేవంటూ పవన్ కళ్యాణ్‌ను వైసీపీ నాయకులు విమర్శించారు. జనసేనకు రాజకీయ భవిష్యత్తు లేదంటూ ఎగతాళి చేశారు. అయితే తాను అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతానని.. ప్రజల కోసం మరింత ఉత్సాహంగా పోరాడానంటూ పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతూ వచ్చారు. ఈ విషయంలో ప్రజలను పవన్ కళ్యాణ్ కన్వెన్స్ చేశారన్నది ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి. జీవితంలో తాను ఎక్కువుగా విజయాలను చూడలేదని.. తొలిప్రేమ తర్వాత విజయాలను చూసిన దాఖలాలు లేవంటూ పలు రాజకీయ సభల్లోనూ ప్రసంగిస్తూ వచ్చారు. ఈ విషయం ప్రజలను బాగా ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది. జనసేన పోటీచేస్తున్న అన్ని స్థానాల్లో గెలిపించాలంటూ ప్రజలను కోరారు. పవన్ కళ్యాణ్ కోరికను ఏపీప్రజలు నెరవేర్చారు. 21 స్థానాల్లో జనసేన అభ్యర్థులను గెలిపించారు. దీంతో తొలిప్రే మ తర్వాత తాను చూసిన అతిపెద్ద విజయమంటూ పవన్ కళ్యాణ్ ఫలితాల తర్వాత పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోటీచేసి న అన్ని స్థానాల్లో విజయం సాధించి వందశాతం సక్సెస్ రేటుతో పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోనూ పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బ్యాక్ టు పెవిలియన్

హైదరాబాద్ : తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, విందు కార్యక్రమాలకు వెళ్లినప్పుడు పిచ్చాపాటిగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే..ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుగా ఉందట వ్యవహారం. సేమ్ టైమ్ సుప్రీంకోర్టులో ఉన్న అనర్హత కేసు కూడా భయపెడుతోందట. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారట. దాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి రాగం వినిపిస్తున్నారు. హైడ్రా విషయంలో అయితే ఓపెన్‌గానే తన వైఖరేంటో చెప్తూ..కూల్చివేతలను అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేస్తున్నారు.రాజకీయ వర్గాల్లో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని చెప్పారు దానం. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కూడా ఖండించారు. కేసీఆర్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు దానం. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న దానం తిరిగి బీఆర్ఎస్‌కు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది.సుప్రీంకోర్టు తీర్పు వస్తే ఫస్ట్ వేటు పడేది దానం మీదేనని అందరూ భావిస్తున్నారు. పైగా కాంగ్రెస్‌లోనే ఉంటే బైపోల్స్ వస్తే తనకు టికెట్ కూడా దక్కదని.. బీఆర్ఎస్‌లోకి వెళ్లడమే బెటర్ అనుకుంటున్నారట దానం. ఒకవేళ ఆయన వస్తానంటే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా లేదా అన్నదే పెద్ద క్వశ్చన్‌గా మారింది.కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ అదుర్స్ అనిపించినా..కంటిన్యూ అవడం కష్టంగా ఉందట. ఓవైపు కాంగ్రెస్ పెద్దలు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదన్న అసంతృప్తి, మరోవైపు అనర్హత గుబులు.. ఇంకోవైపు నియోజకవర్గంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లతో పొసగక..ఏం చేయాలో అర్థం కావడం లేదట జంపింగ్ ఎమ్మెల్యేలకు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు తిరిగి కారు ఎక్కేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోందిమాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక కాంగ్రెస్ గూటికి చేరారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తన నియోజకవర్గానికి మంజూరు అయిన ఓ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు క్యాన్సిల్ చేయడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. ఆయన కూడా తిరిగి తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏం జరగబోతోందో చూడాలి మరి.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం

పిఠాపురం : పవన్ కళ్యాణ్ .. ఆ పేరులోనే ఓ పవర్ ఉంది. పేజీలకు పేజీల డైలాగ్స్ చెప్పకపోయినా, స్ప్రింగ్‌లా డ్యాన్సులు చేయకపోయినా.. ఆయన తెరపై కనిపిస్తే చాలు అభిమానులు ఊగిపోతారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం, సాదాసీదా జీవితం, సాటి మనిషికి సాయం చేసే గుణం ... ఇవే పవన్ కళ్యాణ్‌ను మిగిలిన హీరోల కంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి. సామాన్యులే కాదు ప్రముఖులు ఆయన అభిమానులే. చిరంజీవి తమ్ముడి స్థాయి నుంచి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం స్థాయికి చేరుకునే వరకు ఆయన ప్రస్థానాన్ని పరిశీలిస్తే. కొణిదెల వెంకట్రావు, అంజనా దేవి దంపతులకు 1968 సెప్టెంబర్ 2న మూడో కుమారుడిగా జన్మించారు పవన్ . వెంకట్రావు సాధారణ పోలీస్ కానిస్టేబుల్ .. వృత్తి రీత్యా ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు బదిలీ అవుతూ ఉండేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో నివసించడం వల్ల పవన్ కళ్యాణ్ అన్ని యాసలు , మాండలీకాలు, సంస్కృతులు, ప్రజల జీవన విధానం గమనిస్తుండేవారు. తండ్రి చాలీచాలని జీతం, పేదరికం కారణంగా ఎన్నో కష్టాలు పడ్డ పవన్ కళ్యాణ్ తను హీరోగా నిలదొక్కుకున్న తర్వాత పేదల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేశారు.

అన్ని రంగాల మీద పట్టు

చిన్నతనంలో ఆస్తమా కారణంగా పవన్ ఎంతో బాధపడ్డారు. తరచూ అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యేవారు, స్నేహితులూ తక్కువే. చదువులో చురుగ్గా లేకపోవడంతో ఎంతో ఒత్తిడి అనుభవించిన ఆయన ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారట. అన్నయ్య చిరంజీవి మార్గదర్శకత్వంలో సత్యానంద్ వద్ద నటనలో శిక్షణ తీసుకుని అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ద్వారా హీరోగా పరిచయమయ్యారు. నాటి నుంచి నేటి వరకు తెలుగు వారిని తన నటనతో అలరిస్తూనే ఉన్నారు. ఉన్నత చదువులు చదవకపోయినా అన్ని రంగాల మీద పట్టు సాధించాలనుకున్న పవన్ .. పారా గ్లైడింగ్ , కర్ణాటక సంగీతం, వయోలిన్ నేర్చుకున్నారు. డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ చేసి కంప్యూటర్ ప్రోగ్రామింగ్ గురించి కూడా కొంత పట్టు సాధించారు.

కీలక పాత్ర..

సినిమాలు, షూటింగ్‌లే కాదు.. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, పరిస్థితులపై పవన్‌కు విస్తృతంగా అవగాహన ఉంది. అందుకే అన్నయ్య చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువరాజ్యం అధినేతగా కీలకపాత్ర పోషించారు. తన నమ్మిన సిద్ధాంతాలు, భావజలానికి అనుగుణంగా జనసేన పార్టీని స్థాపించి పోరాటం మొదలుపెట్టారు. జనసేనను రాజకీయాలకు ప్రయోగశాలగా మార్చి అణగారిన వర్గాల నుంచి ప్రతిభావంతులను, సమర్థులను నాయకులుగా తీర్చిదిద్దారు పవన్ . 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించారు. పదేళ్ల పోరాటం తర్వాత పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది సగర్వంగా అసెంబ్లీలో అడుగుపెట్టి, డిప్యూటీ సీఎంగానూ బాధ్యతలు చేపట్టారు.

ట్రెండ్ సెట్టర్ గా పవన్

మరి ఇన్నేళ్ల ప్రస్థానంలో నటుడిగా, రాజకీయ నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఎన్నికోట్ల ఆస్తులు సంపాదించారోనని అందరికీ ఓ డౌట్. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ఆధారంగా పవన్ కళ్యాణ్ ఆస్తులు రూ.165 కోట్లు. జన్వాడ, మంగళగిరి, హైదరాబాద్‌లలో రూ.118 కోట్ల స్థిరాస్థులు.. రూ.14 కోట్లు విలువైన కార్లు, బైకులు ఉన్నాయి. ఇంకా హార్లే డేవిడ్‌సన్ బైక్, బెంజ్ మేబ్యాచ్, రూ.5.4 కోట్ల విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారు, రూ.2.3 కోట్ల విలువైన టయోటా క్రూయిజెర్ పవన్ వద్ద ఉన్నాయి. గడిచిన ఐదేళ్లలో ఆయన రూ.114.76 కోట్లను ఆర్జించగా.. ఆదాయపన్నుగా రూ.47.07 కోట్లు, జీఎస్టీ కింద రూ.26.84 కోట్లను చెల్లించారు. పవన్‌కు రూ. 64.26 కోట్లు అప్పులుండగా.. గడిచిన ఐదేళ్లలో రూ.20 కోట్లను విరాళాల రూపంలో అందజేశారు. రాజకీయాల్లోకి వచ్చి డబ్బును వెనకేసుకున్న లీడర్లకు పవన్ పూర్తి విరుద్ధం. తన సంపద పది మందికీ ఉపయోగపడితే అంతకంటే తృప్తి లేదంటారు . గబ్బర్ సింగ్‌లో చెప్పినట్లుగా తను ట్రెండ్ ఫాలో అవ్వడు.. ట్రెండ్ సెట్ చేస్తాడు.

# ఓడిపోయాక గుర్తొచ్చాయ... నాయనా

## సోషల్ మీడియాలో జగన్ పై సెటైర్లు

గుంటూరు : వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవం నాడు అధ్యక్షుడు చేసే పనే కదా అనుకోవచ్చు. అలా అయితే ఇప్పుడు మాట్లాడుకోవలసిన పనేముంది. 2011, మార్చి 12న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అనగా వైఎస్సార్సీపీని ప్రారంభించారు. అంటే ఇప్పటికి 14 వార్షికోత్సవాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన జగన్ మోహనరెడ్డి ఎన్నిసార్లు జెండా ఎగరేశారో తెలుసా? రెండు లేదా మూడుసార్లు మాత్రమే?ఓ రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినోత్సవం అన్నది చాలా ముఖ్యమైంది. అలాగే పార్టీ మీటింగ్‌లు, అప్పుడప్పుడు పార్టీ ప్లీనరీలు వంటివి చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ తమ వార్షిక వేడుకలు మహానాడు పేరుతో జరుపుకుంటుంది. జనసేన తొలిసారిగా ప్లీనరీని జరుపుకోబోతోంది. వైఎస్సార్సీపీ ఇంతకు ముందు రెండుసార్లు ప్లీనరీని నిర్వహించింది. ఇవాళ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహనరెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఎగురేశారు.పార్టీ జెండాలను ఆయా పార్టీల అధ్యక్షులు తరచుగా ఏమీ ఆవిష్కరించరు కానీ ఆవిర్భావం రోజు మాత్రం తప్పనిసరిగా ఆ పనిచేస్తారు. కానీ 2011లో పార్టీని ప్రారంభించి హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు తొలిసారిగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉపఎన్నికల్లో విజయం తర్వాత పార్టీ అడ్రెస్ విజయవాడకు మారింది. అక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా జగన్ మోహనరెడ్డి మాత్రం పార్టీ కార్యాలయానికి ఎక్కువగా వెళ్లలేదు. ఈ పద్నాలుగేళ్లలో ఆయన జెండాను ఆవిష్కరించింది. పార్టీ కండువాను ధరించింది చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014లో హైదరాబాద్ లో శాసనసభ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో జగన్ మోహనరెడ్డి పార్టీ కండువాను ధరించారు. ఆ తర్వాత ఎప్పుడూ లేదు. 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో నిర్వహించిన ప్లీనరీలో కూడా పార్టీ కండువా వేసుకోలేదు. 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అసెంబ్లీకి వచ్చేప్పుడు కూడా వేసుకోలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు.. అంతకు ముందు చాలా తక్కువగా మాత్రమే పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం అయిన తర్వాత ఇక పార్టీ కార్యాలయం వైపే చూడలేదు. చాలా సార్లు విజయవాడ కార్యాలయంలోనూ.. ఆ తర్వాత తాడేపల్లి బైపాస్ కార్యాలయాల్లోనూ సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలే జెండాను ఆవిష్కరించారు.జగన్ మోహనరెడ్డికి జనంలో ఉన్న చరిష్మా వల్ల ఆయన తిరుగులేని మెజార్టీ సాధించారు కానీ.. ఆయన పార్టీని మాత్రం? జనరల్‌గా పార్టీని నడిపించే ప్రిన్సిపల్స్ ప్రకారం నడపలేదు. వైఎస్సార్సీపీకి కూడా హై లెవల్ నాయకుల కమిటీ ఉంది కానీ వాళ్లు సమావేశం అయ్యేది తక్కువ. వాళ్లతో జగన్ మీటింగ్ పెట్టేది మరీ తక్కువ . ఇక పార్టీ కార్యవర్గం, విస్తృత స్థాయి సమావేశాలు, పార్టీ అనుబంధ విభాగాలు మీటింగ్స్ గురించి మాట్లాడుకోవడానికి ఏం లేదు. వైఎస్సార్సీపీలో రాజకీయ వ్యవహారాలు అప్పట్లో ఉన్న త్రిమూర్తులు సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చూసుకునేవారు. విజయసాయిరెడ్డి పూర్తిగా ఉత్తరాంధ్రను.. వైవీ గోదావరి , రాయలసీమలను చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల వ్యవహారాలను సజ్జల చూసేవారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి- పార్టీకి మధ్య వారధిగా కూడా సజ్జలనే ఉన్నారు. ఇక జగన్ కుటుంబ ఆంతరంగిక బృందంలో చెవిరెడ్డి ఉంటూ.. పార్టీకి సంబంధించిన సర్వేలు, ఫీడ్‌బ్యాక్ మెకానిజం చూసేవాళ్లు. మొత్తం మీద పార్టీ సెటప్ ఇదే. అధికారంలోకి వచ్చిన తర్వాత అయితే ఆయన పూర్తిగా పార్టీకి అందుబాటులో లేరు.ముఖ్యమంత్రిగా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి పార్టీ కార్యకలాపాల్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారని వైసీపీ నేతలు కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు కానీ అదంత సమంజసంగా అనిపించదు. వైఎస్ జగన్ పార్టీని వద్దనుకోలేదు. పైగా ఆయన ఇంత వరకూ చరిత్రలో లేని విధంగా ఆ పార్టీకి జీవితకాల అధ్యక్షుడిగానూ ప్రకటించుకున్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఒప్పుకోలేదు అది వేరే సంగతి. జాతీయ పార్టీల్లో పార్టీ అధ్యక్షులుగా లేని సీఎంలు.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతారు. అంతెందుకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం బీజేపీ జాతీయ ప్లీనరీలో పాల్గొంటారు. ఇతర మీటింగ్‌లకు వెళతారు. తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పుడు అలాగే చేస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం అధ్యక్షుడు, సీఎం కూడా ఆయన ఈ దఫా కూడా చాలాసార్లు పార్టీ ఆఫీసుకు వెళ్లారు. అంతకు ముందూ చేశారు. అంతెందుకు జగన్ తండ్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం సీఎంగా పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు.ఈ విషయంపై పార్టీలో చర్చ జరిగినా ఆ విషయాన్ని ధైర్యంగా జగన్ కు చెప్పగలిగే వాళ్లు అప్పట్లో లేరు. కేవలం జగన్ ఇమేజ్ మీదనే తాము గెలిచాం కానీ.. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు లేవని ఆ పార్టీ నేతలు అంటుండేవారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ఆర్గనైజేషన్ ను బలపరచడానికి కొంత ప్రయత్నం చేసినప్పటికీ.. అదేమీ సక్సెస్ కాలేదు.2024లో ఘోరమైన ఓటమి తర్వాత పార్టీ అధినేత జగన్ మోనహరెడ్డిలో కొంత మార్పు వచ్చింది అనుకోవచ్చు. ఓడిపోయిన వెంటనే ఆయన పార్టీ నేతల మీటింగ్ పెట్టారు. ఇక నుంచి నేను మీ తోనే అని చెప్పారు. ఎక్కువగా పార్టీ నేతలను కలిశారు. ఐదేళ్లు పోరాటం చేద్దాం అని చెప్పారు. అంతే కాదు.. మొన్న అసెంబ్లీకి వైసీపీ కండువాను మెడలో వేసుకొని వచ్చారు. బహుశా ఈ 14 ఏళ్లలో ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఓ 2-3 సార్లు మాత్రమే అలా కండువాతో చూసి ఉంటారు అంతే. ఇప్పుడు తరచుగా పార్టీ కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కార్యాలయం ఆయన ఇంటి ప్రాంగణంలోనే ఉంది. ఒకప్పుడు సీఎం క్యాంప్ ఆఫీసుగా పనిచేసిన కార్యాలయాన్నే ఇప్పుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. ఆయన ఇప్పుడు తరచుగా అక్కడకు వస్తున్నారు నేతలతో మాట్లాడుతున్నారు. చాలా మారిపోయారు. ఆ మార్పులో భాగమే.. ఇప్పుడు పార్టీ జెండా ఎగరేయడం. ఓడిపోయాక కానీ పార్టీని పట్టించుకోవాలని తెలిసిరాలేదు అని కొంతమంది సణుగుతుంటే.. ఏదైతే ఏంటి మాకు కావలసింది ఇదే అని ఆ పార్టీ కార్యకర్తలు ఖుషీ అవుతున్నారు.

# విజయసాయి అప్రూవర్‌గా మారుతున్నారా?

విజయవాడ : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్ది కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐఎ రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్లు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు "తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని "



జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

# టీడీపీకి ట్రబుల్ షూటర్ కావలెను...

విజయవాడ : ఏపీ రాజకీయాలు గమనిస్తున్న వాళ్లకి స్పష్టంగా ఒక విషయం అయితే అర్థమవుతోంది. టీడీపీలో నెమ్మదిగా సీనియర్లను పక్కన పెడుతూ యువరక్తాన్ని పార్టీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక పదవులు వాళ్లకే దక్కుతున్నాయి. 2024 ఎన్నికల్లో గెలిచాక అధిక శాతం మంత్రి పదవులు యువకులకు కొత్తగా ఎమ్మెల్యేలగా ఎన్నికైన వాళ్లకు దక్కాయి. ప్రస్తుత జనరేషన్‌కి ఇది కరెక్టే. కానీ దీనిలో ఒక చిన్న ఇబ్బంది కూడా కనిపిస్తోంది. చాలామంది సీనియర్లు సైలెంట్ అయిపోవడంతో కీలకమైన అంశాల్లో ఇంకా చెప్పాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు కనిపిస్తోంది. సంక్షోభాన్ని పరిష్కరించి పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చే ట్రబుల్ షూటర్స్ కరవైపోయారు. ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదురైనప్పుడు పరిష్కరించాలంటే దానికి కచ్చితంగా సీనియారిటీ కావాలి. ప్రత్యర్థి పార్టీలు ఏదైనా అంటే కౌంటర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇటువైపు నుంచి మరో తిట్టే వాళ్లే ఉంటున్నారు. కానీ ఆ విమర్శలను పార్టీకి అనుకూలంగా మార్చే నైపుణ్యం సీనియారిటీతోనే వస్తుంది. ప్రస్తుత టిడిపిలో అది లోపించిందన్న అభిప్రాయం ఉంది. ఒకప్పుడు చంద్రబాబుకి అండగా ఎర్రన్నాయుడు, కడియం శ్రీహరి, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, లాల్ జన్ బాషా లాంటి నేతలు ఉండేవారు. తర్వాత కాలంలో దేవినేని ఉమా, తలసాని శ్రీనివాస్ యాదవ్, మోత్కుపల్లి నరసింహులు ఇలా లిస్టు పెద్దగానే ఉండేది. ఇప్పుడు పార్టీలో ఉన్నవాళ్లు ఎక్కువ మంది వ్యాపారస్థులు, యువకులు కావడంతో ఆ ట్రబుల్ షూటర్ స్థానం లోపించిందన్న మాటలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. టిడిపి ఇటీవల కాలంలో రెండు ఘటనల్లో సీనియరిటీ లేమిని ఎదుర్కొంది. మొదటిది గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ. రెండోది గుంటూరు మిర్చి యర్డు అంశం. గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించి ఉన్న ఇబ్బందులను, రిజర్వేషన్ వివాదాన్ని నారా లోకేష్ దృష్టికి సరైన సమయంలో అధికారులు తీసుకెళ్లలేదని అంటారు. ఆ తర్వాత జరిగిన తతంగం అందరికీ తెలిసిందే. తాము ఇచ్చిన జీవో 77కు విరుద్ధంగా తామే ఇచ్చిన నోటిఫికేషన్ కావడంతో విపక్ష వైసిపి దీనిలో పెద్దగా కలుగజేసుకోలేదు. కానీ టిడిపికి చాలా ఇబ్బంది కలిగించే పరిణామాలే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 90 వేలమంది అభ్యర్థులకు సంబంధించిన అంశం కావడంతో వారిలో ఎంత మందిలో ఇంకా దీనిపై వ్యతిరేకత ఉందో బయటకు తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని డీల్ చేయడంలో కూటమి ఫెయిల్యూర్ అనే చెప్పాలి. రెండోది గుంటూరు మిర్చి యార్డ్‌లో జగన్ నిరసనకు వెళ్లిన అంశం. మిర్చి రేటు పెంపు అంశంలో తన నిరసన తర్వాతే కేంద్రంతో మాట్లాడిన టిడిపి ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిందని ఆ క్రెడిట్ తమదేనని వైసిపి ఓన్ చేసుకుంది. దీనిపై ఒకటి రెండు ప్రెస్ మీట్‌లు పెట్టి జగన్‌ని విమర్శించడం మినహా పెద్దగా చేసింది ఏమి లేదు. ఇలాంటి అంశాల్లోనే సీనియారిటీ అనేది పనికొస్తుంది. జరిగిన ఇష్యూలోని అన్ని వివరాలను పార్టీకి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచడం సీనియర్ల వల్ల మాత్రమే అయ్యే పని. 'కాంగ్రెస్‌లో సీనియర్ మోస్ట్ లీడర్, తమిళనాడుకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ రూపొందించిందే కామరాజ్ ప్లాన్. దీని ప్రకారం సీనియర్లు ప్రభుత్వ పదవులు నుంచి దిగిపోయి పార్టీకి పరిమితం కావాలి యంగ్ జనరేషన్ మంత్రి పదవిలో ఉండాలి. స్వయంగా తానే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయి 1963లో ఈ ప్లాన్ ప్రకటించారు. నిజానికి ఇది లాల్ బహదూర్ శాస్త్రి, తర్వాత ఇందిరాగాంధీని ప్రధానులు చేయడానికి మొరార్జీ దేశాయ్‌ని దెబ్బ కొట్టడానికి తీసుకొచ్చిన ప్లాన్ అనే విమర్శలు కూడా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీకి తర్వాత కాలంలో ఇది ఎంతో ఉపయోగపడింది. ఈ ప్లాన్ పేరుతో సీనియర్లను పార్టీ పదవుల్లో ఉండిపోయేలా చేసి తనకు కావలసిన యంగ్ టీమ్‌ని ప్రభుత్వ పదవుల్లో నియమించుకున్నారామె. అప్పట్లో సరైన విపక్షం ఉండేది కాదు కాబట్టి కాంగ్రెస్‌కి ఆ ప్లాన్ వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు టిడిపి జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థిని ఎదుర్కొంటుంది. మరి ఇలాంటి సమయంలో సీనియర్లు అందర్నీ పక్కన పెట్టేయడం టిడిపి వేస్తున్న సరైన స్టెప్పో కాదో భవిష్యత్ రాజకీయాలే నిర్ణయిస్తాయి.

# పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ

విజయవాడ : నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటన కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం. అటవీ శాఖ బాధ్యతలు ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్నారు.కాశీనాయన కట్టడాలని కూల్చేయొద్దు అంటూ పవన్ కళ్యాణ్ కి ఇప్పటికే చాలా వినతులు అందాయి. కానీ ఆయన నుండి స్పందన రాలేదు. ఇప్పుడు విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంటర్ కావడంతో భక్తులకు ఊరట కలిగింది. కానీ ఇలా జనసేనకు చెందిన మంత్రిత్వ శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో హోంశాఖ బాధ్యతలు టిడిపి సరిగా నిర్వహించడం లేదంటూ హోం మంత్రి అనితను పవన్ కళ్యాణ్ బహిరంగంగానే విమర్శించిన ఘటన ఇంకా ఎవరూ మరువలేదు.తాను గనుక హోంశాఖ తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని కూడా పవన్ కళ్యాణ్ అప్పట్లో ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చారు. కానీ ఇలా వేరే మంత్రిత్వ శాఖ గురించి బహిరంగంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం పై అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఇప్పుడు ఆయనకు సంబంధించిన శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడంపై అది కూడా జనసేన ప్లీనరీకి ఒక్కరోజు ముందు ఈ పరిణామం జరగడంతో ఏపీ రాజకీయాలు కొత్త చర్చ మొదలైంది. కానీ ఇంత ముఖ్యమైన విషయంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు అనేది కాశీనాయన భక్తులకు అర్థం కావడం లేదు.ఉమ్మడి నెల్లూరు జిల్లా బెడుసుపల్లిలో 1895లో పుట్టిన కాశీ రెడ్డి బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతనలో పడ్డారు. దేశంలోని అనేక తీర్థాలు పుణ్యక్షేత్రాలు సందర్శించి కాశి నాయనగా మారారు. ఆయన పేరు మీద రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు వెలసాయి. కడప జిల్లాలోని బద్వేలు సమీపంలో ఉన్న ఆశ్రమం అతి ముఖ్యమైనది. ఇక్కడ నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు తాను బతికి ఉండగానే కాశి నాయన 104 ఏళ్ల వయస్సు లో 1999లో దేహం చాలించారు. ఆయన పేరు మీద అప్పటి ప్రభుత్వం ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేసింది. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయనకు ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఇప్పుడు అటవీ నిబంధనల పేరుతో ఆయన ఆశ్రమాన్ని అన్నదాన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేయడం పై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం లోకేష్ ఎంట్రీ ఇవ్వడంతో ఆ ఆందోళన సద్దుమణిగినా అది పవన్ కళ్యాణ్ కు చెందిన శాఖ కావడంతో జనసేన దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

# తిరుమలలో నెయ్యి కష్టాలు

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కోక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు. ముందస్తు నిల్వ కింద నెయ్యిని నిల్వ చేయటం లేదు. ఇటీవలి ఒక రోజు నెయ్యి సరఫరా ఆలస్యమైంది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు లడ్డూ తయారీకి సంబంధించిన బూందీ పోటు తయారీ ఆగింది. వేసవిలో భక్తులు రద్దీ ఉంటుంది. దీంతో లడ్డూ ప్రసాదాలు తయారీకి భారీగా నెయ్యి అవసరం ఏర్పడుతుంది. అయితే ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయకపోతే ఇబ్బందులు తప్పేలా లేవని టీటీడీ ఉద్యోగులు చెబుతున్నారు.తిరుపతిలోని స్థానిక ఆలయాల్లోనూ నెయ్యి సరఫరా తగ్గడంతో తిరుచానూరు ఆలయం నుంచి కొద్ది మేర పంపుతున్నారు. సరఫరాదారుల సంఖ్య పడిపోవడంతో కూడా నెయ్యి కొరతకు ఒక కారణమని టీటీడీ ఉద్యోగి చెప్పారు. అయితే టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ (సేకరణ) డిప్యూటీ ఈవో ప్రసాద్ నెయ్యి కొరతపై స్పందిస్తూ త్వరలోనే ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అప్పటి వరకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే శ్రీవారి ప్రసాదాలకు ఎటువంటి లోటు లేకుండా చేయాలని భక్తులు అంటున్నారు.

# కనిపించకుండా పెరిగిన లిక్కర్ ధరలు

నెల్లూరు : ఏపీలో మద్యం ధరల్లో మతలబు జనాలకు తెలిసొచ్చింది. కొద్ది రోజుల క్రితం మద్యం విక్రయాల్లో కమిషన్ చెల్లింపు కోసం బాటిల్‌పై రూ.10 అదనంగా వసూలు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. మద్యం ధరల పెంపుపై విమర్శలు రావడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. మద్యం బాటిళ్ల గరిష్ట ధరలపై అప్పట్లో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్ ప్రకటన కూడా చేశారు. కేవలం రూ.10 మాత్రమే పెరిగినట్టు చెప్పారు. ప్రస్తుతం మద్యం దుకాణాల్లో మాత్రం బాటిల్ పరిమాణం బట్టి అదనపు ధరలు వసూలు చేస్తున్నారు.మద్యం ధరల పెంపుపై ఎక్సైజ్ కమిషనర్ ధర పెరుగుదల కేవలం రూ.10 మాత్రమేనని వివరణ కూడా ఇచ్చారు. బ్రాండ్ లేదా పరిమాణంతో సంబంధం లేదని చెప్పారు. మద్యం క్వార్టర్/హాఫ్/ఫుల్ బాటిల్ అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని చెప్పారు.మద్యం ధర రూ. 15, రూ 20 పెరిగిందనేది అవాస్తవమని, అపోహలకు గురి కావొద్దని అప్పట్లో విజ్ఞప్తి చేశారు. మద్యం ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకాణదారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.కమిషనర్ ప్రకటనకు ప్రస్తుతం వసూలు చేస్తున్న మద్యం ధరలకు పొంతన లేదని క్లారిటీ వచ్చేసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది అక్టోబర్ 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు మొదలయ్యాయి. అదే సమయంలో రెండు పాపులర్ బ్రాండ్ల మద్యం ధరల్ని రూ.40 వరకు తగ్గించారు. ప్రముఖ సినీ నటుడు బ్రాండింగ్ చేస్తున్న బ్రాందీతో పాటు మరో రెండు రకాల విస్కీ ధరల్ని గణనీయంగా తగ్గించారు. రూ.220 క్వార్టర్ బ్రాందీ ధరను రూ. 180కు తగ్గించారు. మరో ప్రముఖ బ్రాండ్ విస్కీ ధరను కూడా తగ్గించారు. గత ఐదేళ్లలో పాపులర్ బ్రాండ్ల మద్యం కొరత ఏపీలో తీవ్రంగా ఉండేది. ఈ క్రమంలో ప్రైవేట్ మద్యం దుకాణాల్లో అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.ఏపీలో మద్యం ధరల్ని తగ్గిస్తామని, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు విస్తృతంగా ప్రచారం చేశాయి. రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తున్నారని, ధరల్ని అదుపు చేస్తామని విస్తృత ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు మూడు పాపులర్ బ్రాండ్ల ధరలు మాత్రమే కాస్త తగ్గాయి. 2019 మే నాటికి ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం మద్యం ధరలు దాదాపుగా రెట్టింపు అయ్యాయి. దాదాపు రూ.30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి మద్యం ద్వారా లభిస్తోంది. ఈ క్రమంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోతామనే ఉద్దేశంతో ధరలు తగ్గించడానికి ప్రభుత్వం సాహసించలేదు.గత ఐదేళ్లలో మద్యం వ్యాపారం నేరుగా ప్రభుత్వమే నిర్వహించింది. దీంతో కమిషన్లు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాలను ప్రైవేట్ వ్యాపారులకు అప్పగించడంతో వారికి కమిషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇస్తానన్న కమిషన్‌కు చెల్లిస్తున్న దానికి పొంతన లేక పోవడంతో వ్యాపారులు ఆందోళన బాట పట్టారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా మద్యం ధరల్ని పెంచారు.క్వార్టర్ బాటిల్ ధర రూ.10 పెంచినట్టు చెప్పినా, ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు అదనంగా రూ.10వసూలు చేస్తున్నారు. హాఫ్ బాటిల్‌కు రూ.20, ఫుల్ బాటిల్ ధరపై రూ.40 చొప్పున కొత్త ధరల్ని ముద్రించి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంచలేదు2023-24లో దాదాపు రూ.36వేల కోట్ల రుపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించింది. ఇందులో డిస్టిలరీలకు చెల్లించిన డబ్బుతో పాటు ఉద్యోగుల జీతాలకు పోగా రూ.28-30వేల కోట్ల రుపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయంపై స్పష్టత రావాల్సి ఉంది.మద్యం దుకాణాల్లో విక్రయాలకు 20శాతం కమిషన్ లభిస్తుందని ప్రచారం చేయడంతో పోటీ పడి దరఖాస్తులు చేశారు. ఈక్రమంలో లిక్కర్ వ్యాపారంలో పెట్టుబడులకు తగిన విధంగా లాభాలు రావడం లేదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్‌లో కమిషన్ పెంచకపోతే అమ్మకాలు నిలిపివేస్తామని అల్టిమేటం కూడా ఇచ్చారువ్యాపారులకు 14శాతానికి మార్జిన్ పెంచడం వల్ల రూ.వెయ్యి కోట్ల వరకు ప్రభుత్వం కోల్పోతుందని దీని స్థానంలో ధరలు పెంచాలని ఎక్సైజ్ శాఖ పలు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.గరిష్ట చిల్లర ధర రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 ధర పెంచాలని ప్రతి పాదన రెడీ చేసింది. మద్యం బ్రాండ్లలో అన్ని కేటగిరీలకు 14శాతం మార్జిన్ ఇచ్చి , రూ.150 ఖరీదు దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచితే ప్రభుత్వానికి రూ.135 కోట్లు మాత్రమే నష్టం అని లెక్కలు వేసింది. అయితే ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు రూ.10 చొప్పున ధర పెంచి విక్రయిస్తున్నారు. క్వార్టర్ రూ.99 బ్రాండ్లు మినహా అన్నిటి పై రూ.10 పెంచి, 14శాతం మార్జిన్ ఇస్తే ప్రభుత్వానికి రూ.320 కోట్లు అదనంగా లభిస్తుంది. రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచి మార్జిన్ను రెండు కేటగి రీల్లో 10.5, 14 శాతాలుగా అమలుచేస్తే రూ.220 కోట్ల ఆదాయం పెరుగుతుందని లెక్కలు వేస్తున్నారు.

## బిటి రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

అడ్డగూడూరు/మార్చి14(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండలం మానాయికుంట ఎక్స్ రోడ్ నుండి గట్టుసింగారం మీదుగా ధర్మారం కోటమర్తి స్టేజి నుండి వలిగొండ ఎన్ హెచ్ సి ఆర్ ఆర్ నిధులు 9 కోట్లతో మంజూరైన బిటి రోడ్డుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు, ఈ రోడ్డు వలన గట్టుసింగారం ధర్మారం కోటమర్తి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కొన్ని సంవత్సరాల కలను సహకారం చేసినటువంటి కాంగ్రెస్



ప్రభుత్వానికి ఈ మూడు గ్రామాల ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు. ఎన్నో ఏళ్ల కల సహకారం అయిందని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, సహాయ సహకారాలతో అడ్డగూడూరు మండల లోని అనేక గ్రామాలకు రోడ్లను మంజూరు చేసుకున్నట్లుగా తెలిపారు. అదే విధంగా మానాయకుంట నుంచి జానకిపురం గ్రామం వరకు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయని అది కూడా త్వరలోనే పూర్తవుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ రుణపడినని ఉంటానని ఆయన తెలిపారు. గత పాలకులు కమిషన్ల కోసమే పనిచేశారు. కానీ ఈ ప్రాంతంలో పుట్టిన వాడిని కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అదేవిధంగా మానాయకుంట వాగులో చెక్ డ్యామ్ త్వరలో కట్టించి తీరుతామని బిక్కేరు వాగులో చెక్ డ్యామ్ లో నిర్మాణంతో పాటుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయక సహకారాలతో నీటిని వదిలినట్లుగా ఆయన తెలిపారు. గత పాలకుల కాలంలో బిక్కేరు వెంబడి ఉన్న గ్రామాలు కరువును చూశాయని అలాంటి సందర్భాలు ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. కొంతమంది అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారికి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈ.నరసింహులు మరియు ఏఈ, డి ఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మన గోటి జోజి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకల చిరంజీవి, బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సిరెడ్డి డైరెక్టర్లు బాలె%శీ%ల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య, కడారి శ్రీశైలం, తారల శ్రీశైలం, కడారి శ్రీను, కడారి నాగరాజు, పార్టీ మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి, మందుల సోమన్న, మంటీపల్లి గంగయ్య, వినోద,బొమ్మగాని అంజమ్మ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ సందర్భంగా మహిళ సంబరాలు

అడ్డగూడూరు/మార్చి 14(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో మహిళా మాతృ మూర్తులు గ్రామంలో ఘనంగా హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు.గ్రామంలో సంప్రదాయం ప్రకారంగా వివిధ రకాల రంగులతో ఆట పాటలతో సంప్రదాయం మర్చిపోకుండా సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ పండుగ కులబేదా,మత విభేద, లేకుండా వరుస,వాయి,లేకుండా జరిగే ముందు తరాల నుండి వచ్చే వానవాయితీ హోలీ



సంప్రదాయమని వారు చెప్పుకొచ్చారు.మహిళా మాతృ మూర్తులు ఆట పటలతో కాముని పున్నమితో వచ్చే ఈ పండుగను భక్తి శ్రద్ధలతో శ్రీ పురుషులు,వరుస,వాయి విభేదాలు లేకుండా జరుపుకునే పండుగ హోలీ పండుగ అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్దేవి మహిళా మూర్తులు ఘనంగా నిర్వహించారు.ఇంటింట తిరుగుతూ..ఆటపాటలతో వారి అపురూప గానంతో హోలీ పండుగ పాటలు పాడుతూ.. కనువింపు చేసేలా వారికి తోచిన సహాయం తీసుకుంటూ.. సంప్రదాయం ప్రకారంగ గ్రామంలో మధ్యాహ్నం సమయం 12 గంటల వరకు గ్రామంలో పెద్దలు, పటేన్లు,పట్వారిలు,మామూలు సామాన్యమైన ప్రజల ఇళ్లల్లో తేడా లేకుండా ఇంటింటా తిరుగుతూ.. సంప్రదాయ సంవత్సరానికి ఒకసారె వచ్చే పండుగను గ్రామ మహిళ మూర్తులు హోలీ పండుగ నిర్వహించుకుంటారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు నీర్మాల లక్ష్మమ్మ,ఇంద్రకంటి లక్ష్మమ్మ,బోడ సోమక్క,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో తప్పులు

హైదరాబాద్ : తెలంగాణలో మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ప్రశాంతంగానే పరీక్షలు జరుగుతున్నాయి. ఒక నిమిషం నిబంధన ఎత్తివేయంతో విద్యార్థుల్లో టెన్షన్ పోయింది. అయితే ఈ సారి పరీక్షల్లో వరుసగా తప్పులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రశ్నపత్రాల్లో అనేక తప్పులు గుర్తించబడ్డాయి, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు గతంలోనూ (ఉదా., 2019లో) చూసినట్లే మళ్లీ తలెత్తాయి, ఇంటర్ బోర్డు నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ప్రశ్నపత్రాల్లో అక్షర దోషాలు: మార్చి 11 జరిగిన ఫస్ట్ ఇయర్ బొటనీ, మ్యాథ్స్ పేపర్‌లలో చిన్నచిన్న తప్పులు గుర్తించారు. ఇంటర్ బోర్డు ఈ తప్పులను సవరించి విద్యార్థులకు తెలపాలని ఆదేశించింది.ముద్రణ లోపాలు: ఇంగ్లిష్ ప్రశ్నపత్రంలో 4, 5 పేజీల్లో మసకగా ముద్రణ జరిగిందని, దీనివల్ల ప్రశ్నలు స్పష్టంగా కనిపించలేదని తెలిపింది. దీనికి బోర్డు మార్కులు కేటాయిస్తామని ప్రకటించింది.ఆరు తప్పులతో తిప్పలు: మార్చి 12న ప్రశ్నపత్రాల్లో ఆరు తప్పులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరణలు చేయాలని బోర్డు సూచించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యారు.

గతంలోనూ సమస్యలు:

2019లో పరీక్షలకు హాజరైనా ఆబ్సెంట్‌గా చూపడం, 900కు పైగా మార్కులు వచ్చినా ఫెయిల్ చేయడం వంటి తప్పిదాలు జరిగాయి,

### మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకైనా రాష్ట్ర బడ్జెట్లో

# విద్యకు 15% నిధులు కేటాయించాలి

**- బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ డిమాండ్**

గత దశాబ్ద కాలంగా పాలకులు విద్యకు కేవలం 6.6% మాత్రమే నిధులు కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయించి, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని,నాణ్యమైన విద్యను అందిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి తీరా 2024-25 లో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2,91,191 కోట్ల రూపాయల్లో కేవలం 21,292 కోట్లు (7.3%) మాత్రమే విద్యకు కేటాయించడం జరిగింది. బీమారు రాష్ట్రాలని చెప్పన్న రాజస్థాన్ లో 18%, ఉత్తర ప్రదేశ్ 13%, మధ్యప్రదేశ్ 16%,

బీహార్ 18.4% నిధులు కేటాయించడం జరుగుతోంది. అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాలైన మన పొరుగు రాష్ట్రాలు తమిళనాడు 13.4%, కేరళ 14.8%, కర్ణాటక 12.9%, ఆంధ్ర ప్రదేశ్ 13% విద్యకు కేటాయిస్తున్నాయి. కానీ మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము గత సంవత్సరం 7.3% మాత్రమే విద్యకు కేటాయించడం జరిగింది. ఇప్పుడు తెలంగాణా దేశములో అన్ని రాష్ట్రాలతో పోటీ పడుతూ తెలంగాణా రైజింగ్ నంబర్ 1 అని మన గౌరవ ముఖ్యమంత్రి చెప్తున్నారు. కనుక విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులో కూడా బీమారు రాష్ట్రాలతో పాటు దక్షిణాది పొరుగు రాష్ట్రాల కంటే అధిక నిధులు కేటాయించి తెలంగాణాను నంబర్ 1 గా నిలుపాల్సిన అవసరం ఉంది. ఈనాడు ప్రజల ఆదాయల్లో అత్యధిక ఆదాయాలు తమ పిల్లల చదువులకు, వైద్యానికే ఖర్చు పెడుతున్నారు. వాటికోసం అప్పులు చేసైనా తమ పిల్లలకు మంచి చదువులు చదివించాలని ఆరాటపడుతున్నారు. ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజుల భారం మోయలేక అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వం ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ చేస్తూనే, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది. ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం పెరిగేలా ప్రభుత్వ చర్యలు ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వము ప్రతీ సంవత్సరము ప్రవేశపెట్టే మొత్తం బడ్జెట్టు పెరుగుతుంది. కానీ విద్యారంగానికి కేటాయింపులు తగ్గుతున్నవి. ఇది హాస్యాస్పదమైన విషయం.

మొత్తం బడ్జెట్ కేటాయింపులు పెరిగినప్పుడు, ఆయా రంగాలకు కేటాయించే కేటాయింపుల్లో కూడా పెరుగుదల ఉండాలి. తద్వారా విద్యారంగానికి కూడా బడ్జెట్ కేటాయింపులు పెరగాలి.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెజారిటీగా చదువుతున్నది బహుజన వర్గాల పిల్లలే. బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు మాట మాట్లాడితే రాజ్యాధికారం అని మాట్లాడుతున్నాయి. రాజ్యాధికారం అవసరమే కానీ విద్య లేకుండా రాజ్యాధికారం రాదు. పునాది మరిచిపోయి సింహాసనం ఎక్కుతామంటే అదెలా సాధ్యం. బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే ఆ వర్గాలు అవిద్య నుండి విద్యలోకి పయనించాలి. ఆ వర్గాలు విద్యాపరంగా ఎదిగిన నాడు తమ హక్కులకోసం పోరాడుతారు. ఉన్నతమైన చదువులు చదివి శాస్త్రవేత్తలు గా, ఐఏఎస్, ఐపిఎస్ లాంటి అనేక పరిపాలనా సంబంధమైన ఉన్నత స్థానాలలో విధాన నిర్ణయాలు చేసే చోటుకు చేరుకుంటారు. మేధావులుగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించుటకు అవకాశం ఉంటుంది. ఎవరి పైన ఆధారపడే అవకాశం లేకుండా స్వయం కృషితో అన్ని రంగాల్లో విజయం సాధించి తమ వర్గాలకు సామాజిక న్యాయం కోసం కృషి చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ఈ రాష్ట్రంలోని దళిత గిరిజన అట్టడుగు పేద వర్గాల హక్కుల కోసం పనిచేస్తున్నామని చెప్పన్న ఎంఆర్ పిఎస్, ధర్మ సమాజ్ పార్టీ, మాల మహానాడు, వివిధ బీసీ సంక్షేమ సంఘాలు, గిరిజన సంక్షేమ సంఘాలు లాంటి సంఘాలకు ఒక విజ్ఞప్తి చేస్తుంది. తాము కూడా ప్రభుత్వము ప్రవేశ పెట్టే బడ్జెట్లో విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు నిధుల కేటాయింపులో అధిక శాతం నిధులు కేటాయించాలని తమ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని కోరాలని, ప్రెషర్ గ్రూప్స్ గా పనిచేయాలి అని కోరుతున్నాము. ప్రతీ సంవత్సరము ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి తక్కువగా కేటాయిస్తున్న కేటాయింపుల విషయంలో పెద్దగా ఈ సంఘాలు దృష్టి పెడుతున్నట్లుగా కనిపిస్తలేదు. డిమాండ్ చేస్తున్నట్లు లేదు. ఆయా సంఘాలు తమ వాణిని ఈ సమయములో వినిపించాలని కోరుతున్నాము.

ఇటీవల విడుదల చేసిన అసర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొనసాగిస్తున్నారు. 5.4% పాఠశాలల్లో టాయిలెట్స్ లేవు. ముఖ్యంగా 27% పాఠశాలల్లో బాలికలకు మూత్రశాలల సౌకర్యము లేదు. అదేవిధంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వము విడుదల చేసిన 2024 అబ్ స్ట్రాక్ట్ నివేదిక 11.95% మంది పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని తెలియజేసింది. చాలా గురుకుల, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు లేవు. పిల్లలకు నాణ్యమైన సమాన విద్య అందాలంటే ఇప్పుడున్న బడ్జెట్ సరిపోదు. అది పెంచాల్సిన అవసరం ఉంది.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6.57%(2023-24 బడ్జెట్లో) మాత్రమే కేటాయిస్తే, ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 7.3%(2024-25 బడ్జెట్లో) మాత్రమే కేటాయించింది. మార్పల్లా ప్రభుత్వానికి ముందు "ప్రజా" అని పదం చేర్చుకుంటే అది ప్రజా ప్రభుత్వం అయిపోదు. భ్రమలు కల్పించటం కాకుండా వాస్తవంలో నిజాయితీతో ఉండాలి.

ప్రభుత్వాలు మాటలైతే మాట్లాడుతవి. ఆ మాటలు చేతల రూపం దాల్చాలంటే ప్రజల డిమాండ్ ముఖ్యమైంది. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ప్రాధాన్యతలు వేరే రకంగా ఉంటవి. అధికారం చుట్టూ ఉన్నతవర్గాలు, పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు తిరుగుతుంటాయి. ప్రెషర్ గ్రూప్స్ గా తమ తమ ప్రయోజనాలు నెరవేర్చుకొనుటకు ప్రభుత్వాలను ప్రభావితం చేస్తుంటారు. వత్తిడి చేస్తుంటారు. మనం మాత్రం ఎన్నికల్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు కదా, మ్యానిఫెస్టోలో కూడా పెట్టారుకదా! అని నమ్మి ఎవరి పనుల్లో వారుంటాము. తమ తమ ప్రయోజనాలు నెరవేర్చుకునే పనిలో (వారు) అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ పెద్దల చుట్టూ విరామం లేకుండా తిరుగుతుంటారు. వత్తిడి తెస్తుంటారు. తమకు అనుకూలంగా కేటాయింపులు చేయించుకుంటారు. మనం నమ్మి ప్రభుత్వం బడ్జెట్లో 15% పెట్టకపోతుందా అని ఎదురుచూస్తుంటాము. తీరా ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7.3% చూసి అయ్యో! కే సీ ఆర్ సర్కార్ అలా చెస్తె, రేవంత్ సర్కార్ కూడా ఇలా చేసిందేమిటని అనుకుంటాము! అందుకనే అప్రమత్తత అవసరం. ప్రజల చైతన్యం ముఖ్యమైంది. వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి యువజన సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు అందరూ కూడా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలి, వీలైన మేరకు వత్తిడి తీసుకురావాలి. ప్రాతినిధ్యాలు చేయాలి. అవసరమైతే సంఘటిత ఉద్యమం చేయాలి. అట్లైతేనే ప్రభుత్వం విద్యను ప్రాధాన్యతా రంగంగా చూస్తుంది. మనము అప్రమత్తంగా లేనట్లయితే వారికి ప్రాధాన్యతలు వేరే రకంగా ఉంటవి అనే విషయం గమనంలో ఉండాలి.

అందుకని రాజకీయాధికారం కోసం సంఘటిత పడుతూనే విద్యా, వైద్య రంగాలకు నిధుల కేటాయింపు పట్ల కూడా వివిధ సంస్థలు అప్రమత్తంగా ఉండాలి. ప్రెషర్ గ్రూప్స్ గా పనిచేయాలి. బీసీ సంఘాల జేఏసి అని ఇటీవల ప్రకటించారు . మరి ఈ బీసీ సంఘాల జేఏసికి బాధ్యత లేదా! బీసీ సంఘాల జేఏసి నీ లీడ్ చేస్తున్న చిరంజీవులు గారు ఉన్నత పదవులు నిర్వహించిన మేధావి. విద్యాశాఖ డైరక్టర్ గా కూడా పనిచేశారు. సమస్యలు ఏమిటో వారికి తెలుసు. కావున పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలన్న, నాణ్యమైన విద్యను అందించాలన్న సరిపోను నిధులు ఉంటేనే సాధ్యం అవుతుంది. బీసీ సంఘాల జేఏసి ఈ దిశలో కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

ప్రాథమిక విద్యారంగం మొదలుకొని ఉన్నత విద్యారంగం లోని విద్యాసంస్థలన్నీ నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతీ సంవత్సరము లక్షల కోట్ల బడ్జెట్లు ప్రవేశపెడుతున్నారు. కానీ విద్యకు కేటాయింపుల కొచ్చే సరికి కొసరి కొసరి కేటాయిస్తున్నారు. రీజినల్ రింగ్ రోడ్లకు, హై కోర్టు నిర్మాణానికి నిధుల కేటాయింపులో లేని నిధుల కొరత విద్యారంగానికి వచ్చే వరకు ఎందుకు? ఎందుకుండాలి. విద్యారంగం ఏమన్న అప్రధాన రంగమా!

రీజినల్ రింగ్ రోడ్డు, హై కోర్టు కడుతామని ఎన్నికల్లో హామీలేమీ ఇవ్వలేదు కదా! హామీ ఇచ్చిన విద్యారంగానికి 15% నిధులు ఇవ్వచ్చు కదా! ఏది ప్రధానము, ఏది అప్రధానము అనే విషయంలో ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యోచించి సంక్షోభంలో ఉన్న తెలంగాణ విద్యారంగాన్ని గట్టెక్కించడానికి తాము మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకైనా ఈ బడ్జెట్లో (2025-26) విద్యారంగానికి 15% తగ్గకుండా నిధులు కేటాయించాలని కోరుతున్నాము. నిజమైన ప్రజా ప్రభుత్వంగా పాలన చేయాలని ఆశిద్దాం.



**- ఇంజమూరి రఘునందన్,**
**సెల్: 9866102962.**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)**

# మరింత పెరిగిన హెచ్ఎండీఏ పరిధి

హైదరాబాద్ : హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఊఓఆం స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మన్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజా గా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరిస్తూ.. హెచ్ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఊఓఆం పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్ఎంఆర్‌లో కలిపారు.జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగా రెడ్డి జిల్లాలో 533, మేడ్చల్- మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మె?త్తం 1,355 గ్రామాలు హెచ్ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.

**డబుల్ డెక్కర్ కారిడార్**

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరా బాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు.తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివేటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొరంగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఆ మేరకు ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది.కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు.

ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ జాతీయ రహదారి వైపు ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.



## వికలాంగుల మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో హోలీ

హైదరాబాద్, మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి)

హోలీ పండుగ సందర్భంగా దుర్గ నగర్ లో మల్కాజిగిరి లో కుటుంబ సభ్యులు వికలాంగులతో కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వినయ్ హోలీ సంబరాలు చేసుకున్నారు. కులామతాలకు ప్రతికగా అందరి జీవితాల్లో రంగుల రంగుల హరివిల్లు వెలివిరియాలని ఈ హోలీ పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరూ హోలీ పండుగ రంగుల మాయంగా చేసుకోవాలని కోరుకుంతున్నాం చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ తో పాటు ఎన్. శాంత బాయి ఎన్.ఉమా రాణి,డి. అఖిల్ ,డి.శైలజ ,డి.శ్రావణి, ఎన్.శైలజ దివ్య ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## సూర్య నమస్కారం బృందం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

### వ్యాయామంతో ఆరోగ్యం పదిలం- మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్

గజ్వేల్:14 మార్చ్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా సూర్య నమస్కారాల బృందం ఆధ్వర్యంలో హోలీ పండుగ వైభవంగా నిర్వహించి ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, రంగుల హరివిల్లు మాయం కావాలని



ఆకాంక్షించారు, సూర్య నమస్కారం బృందం సభ్యులు ప్రతిరోజు ఉదయం వ్యాయామం చేయడం అభినందనీయమని, మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని ప్రతి ఒక్కరూ వ్యాయామంపై దృష్టి సారించాలని నడక శరీరానికి ఎంతో మంచిదని, ప్రతిరోజు ఉదయం, వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సూర్య నమస్కారం బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చంద శ్రీధర్ కి ఉగాది పురస్కారం

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి మార్చ్ 14 హైద్రాబాద్ లోని రవీంద్రభారతి కలక్షేత్రం లో శ్రీ తార ఆర్ట్స్ అకాడమీ లో శ్రీ చంద శ్రీధర్ చేస్తున్న సమాజసేవ కు గుర్తింపుగా ఉగాది



పురస్కరము ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా విచ్చేసిన సినీ నటుడు శ్రీ సుమన్ బిసి కమిషన్ చైర్మన్ వాకులాభరణం కృష్ణమోహన్ మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు సంగారెడ్డి పట్టణం కు చెందిన శ్రీ చంద శ్రీధర్ మాట్లాడుతూ తను గత 25 సంవత్సరాములుగా చేస్తున్న సమాజసేవ కు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్లు ఈ సందర్భంగా తార ఆర్ట్స్ అకాడమీ వారికి ధన్యవాదములు తెలిపారు



## హోలీ సంబరాల్లో సుభాష్ నగర్ కార్పొరేటర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సుభాష్ డివిజన్ ప్రజలందరికీ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక మహిళలతో రంగులు వేసుకుంటు ఉత్సాహంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు బస్తివాసులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం సిగ్గుచేటు.-వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:14 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి)

అసెంబ్లీ నుండి మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ శశి సెషన్స్ నుండి సస్పెండ్ చేయడం నిరసిస్తూ గజ్వేల్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీలో నిలదీస్తుంటే ప్రశ్నిస్తూ కడిగి వేస్తా ఉంటే, దాని జీర్ణించుకోలేని భరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం చాలా సిగ్గుచేటని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. భారత రాజ్యాంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. జగదీశ్వర్ రెడ్డి ఏం తప్పు చేశారని ఎందుకు సస్పెండ్ చేశారని



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నీళ్ల లేక పంటలు ఎండిపోతా ఉంటే రైతులు 1000 కనులతో సాగునీరు కోసం ఎదురుచూస్తా ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేకుండా చుక్క నీరును కూడా రైతులకు అందించకపోవడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు, రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు, రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు, రైతులకు బోనస్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల విధాలను వలన రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి వెనుకబడిందన్నారు. నీళ్ల లేక రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోర్లు వేసుకున్న ఫలితం లేకుండా ఉండటంతో దాదాపు 448 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, మరికంటి కనకయ్య, మామిడి శ్రీధర్, కొల్గూరు ఎంపిటిసి గొడుగు జ్యోతి స్వామి, నాయకులు మాజీ సర్పంచ్ బయ్యారం శ్రీనివాస్ రెడ్డి, కటిక శీను, దయానంద రెడ్డి, కరీం, బీరయ్య, లతీఫ్,గజ్వేల్ మాజిక్ ఆప్షన్ అహ్మద్, తదితరులున్నారు

## రావిరాల గ్రామంలో ఘనంగా రంగుల హోలీ

- పెద్దలు యువకులు పిల్లలతో కలిసి ఉత్సాహంగా హోలీ సంబురాలు
-అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన రావిరాల గ్రామస్తులు
- చిన్న పెద్ద అనే భేదం లేకుండా హోలీ సంబరాలు చేసుకున్న గ్రామస్తులు



మహేశ్వరం, మర్చి 14,(ప్రజా కలం )

రావిరాల గ్రామంలో పెద్దలు యువకులు పిల్లలతో కలిసి ఉత్సాహంగా హోలీ సంబురాలు నిర్వహించారు.పంచవర్ణ రంగులతో అంగరంగా వైభవంగా హోలీ పండగ సంబరాలను రావిర్యాలలోని. గ్రామ యువకులు ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి 8 గంటలకు గ్రామంలోని కముని కాంతలో కాముని దహనం చేసిన గ్రామస్తులు ఉదయం 6గంటల నుండే యువత గ్రామం లోని పురవీదుల్లో తిరుగుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రావిర్యాల ప్రధాన చౌరస్తాల వద్ద హిందూ సాంప్రదయాలు ఉట్టిపడేలా మెడలో కషయపు కండువాలు కప్పుకొని రంగులు వెదజల్లుతూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఈ హోలీ సంబరాలు జరుపుకున్నారు.






## బీహార్లోని బుద్ధగాయ మందిరం బౌద్ధులకే చెందాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మార్చ్ 14:


ప్రపంచంలో అతి ప్రాముఖ్యత గల బీహార్ లోని బుద్ధిస్టులకు పుణ్యక్షేత్రమైన "బుద్ధగాయ మహాబోధి మహావిహార్" ను బ్రాహ్మణులు ఆక్రమించడం, మందిరంలో సభ్యులుగా ఉండటాన్ని నిరసిస్తూ అల్ ఇండియా బుద్ధ ఫోరమ్ కమిటీ ఆధ్వర్యంలో గత ఫిబ్రవరి 12నుంచి మహాధర్నాతో నిరసనలు తెలియజేస్తున్నారు. ఇందులో బౌద్ధ బిక్షువులు మాట్లాడుతూ సిద్ధార్థుడిగా వచ్చి బోధివృక్షం వద్ద తపస్సు చేసి, సంపూర్ణ జ్ఞానోదయం పొందిన బుద్ధుడిగా మారిన ప్రవిత్రమైన స్థలం. అదే వృక్షం బౌద్ధులకు ఎంతో పుణ్యప్రదేశం. ఈ బోధివృక్ష సందర్శనకు ప్రపంచంలోని సుమారు 92 బౌద్ధ దేశాలు వచ్చి దర్శనం చేసుకొనే ప్రాంతం. అయితే బుద్ధగాయ టెంపుల్ కు సంబంధించిన "బి.టి -1949 చట్టాన్ని" కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



తీసుకువచ్చి బుద్ధుడి మందిరంలో 9మందిగల సభ్యులలో బ్రాహ్మణులను 5గురుని నియమించారు. అందులో కేవలం బౌద్ధులను 4గురుని నియమించడాన్ని వ్యతిరేకిస్తూ, బుద్ధ దేవాలయంలో బ్రాహ్మణులను చేర్చడం మోస పూరితమైనదిగా భావిస్తున్నామని అన్నారు. తమ సమస్త బౌద్ధుల డిమాండ్ అట్టి వివక్షపూరిత చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, బౌద్ధ దేవాలయలను బుద్ధిస్టులకే చెందాలని 32రోజులుగా మహాధర్నాలో పాల్గొన్న నిజామాబాదు జిల్లా పాలెం గ్రామవాసి బౌద్ధబిక్షువుయేనా భంతే సత్యబోధి గారు పాల్గొంటున్నారు. అలాగే తెలంగాణ జిల్లాలోని ఉపాసకులు, సామాజిక కార్యకర్తలు, అంబేద్కర్ వారసులు గ్రామ గ్రామాన నిరసనలు తెలియజేసస్తూ బుద్ధగాయ లోని బౌద్ధ బిక్షువులకు తమ సంఘీభావం తెలియజేయలని ఈ సందర్భంగా భంతే సత్యబోధి విజ్ఞప్తి చేశారు. అలాగే మహాధర్నాలో పాల్గొన్నా బౌద్ధబిక్షులపై బనాయించిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలంటూ అల్ ఇండియా బుద్ధ సొసైటీ ఉపాధ్యక్షులు భంతే సత్యబోధి డిమాండ్ చేశారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత


వలిగొండ మార్చి 14 ప్రజాకలం:మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన ఎర్ర రామాంజి,ఎర్ర శ్రీశైలం అను వ్యక్తులు గ్రామంలోని మూసి పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొన్నారు.అనంతరం అదే గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారుగా 35 టన్నుల ఇసుక డంపును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై యూగందర్ తెలిపారు.



## శామీర్ పేట నూతన ఎంఈఓ గా కమలాకర్ బాధ్యతలు స్వీకరణ

శామీర్ పేట / మార్చ్ 13 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట్ మండల విద్యాధికారి (ఎంఈఓ - ఎఫ్ఏసీ) గా బొమరాశిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల విద్యా సంచాలకుల ఉత్తర్వుల మేరకు, ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న తూమ్కుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. వసంతకుమారి పదవీ విరమణ నేపథ్యంలో ఈ తాత్కాలిక నియామకం జరిగింది. విద్యా విభాగ పనితీరు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాలల పర్యవేక్షణను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఈ నియామకం చేసినట్లు అధికారులు తెలిపారు.



# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ కక్షపూరితం...

## - బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్

## - సస్పెన్షన్కు నిరసనగా సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం

ఎల్లారెడ్డి మార్చ్ 14 ప్రజా కలం ప్రతినిధి : సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం కక్షపూరితమని ఎల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ ఆరోపించారు. ఇందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, స్థానిక మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సూచనల మేరకు శుక్రవారం సాయంత్రం ఎల్లారెడ్డి పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా పరిపాలన కొనసాగిస్తు న్నారని మండిపడ్డారు. అంతేగాక గురువారం నిర్వహించిన అసెంబ్లీ



బడ్జెట్ సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతుండ గా అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అడుగడుగునా అడ్డుకోవడంతో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సభ మీ ఒక్కరిదీ కాదు అన్నాడని తెలిపారు. దీంతో ఆయనను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ప్రకటించారని ఆయన తెలిపారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు, డి సి సి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, సీనియర్ నాయకులు శ్రవణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ దేవదాస్, నాయకులు ఇమ్రాన్, బరకత్, కృష్ణా రెడ్డి, మల్లారెడ్డి, నాగం రాజయ్య, అరవింద్ గౌడ్, బబ్లు, విఠల్, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జీవితం రంగుల మయం-ఆశా కటారి

కంటోన్మెంట్ మార్చ్ 14 ప్రజాకలం ప్రతినిధి..

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం భారతదేశం కాగా ప్రతి పర్వదినం వెనుక ఒక ప్రత్యేకత దాగి ఉందని మహిళలు తెలిపారు. రంగులతో కూడిన హెూలీ జీవితాలకు సాదృశ్యం అని మహిళలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ లో ఆశా కటారియా ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ కటారియం మాట్లాడుతూ .. ప్రతి ఏట హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, సుఖశాంతులతో హెూలీ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కటారియా,మంజు. సంధ్య, కిరన్య,అర్చన,ఊర్మిళ మఖన తదితరులు పాల్గొన్నారు




# సుఖ శాంతులు నింపే హెూలీ:భానుక మల్లికార్జున్

కంటోన్మెంట్ మార్చ్ 14 ప్రజాకలం ప్రతినిధి..

హెూలీ వేడుకలు అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కంటోన్మెంట్ నామినేటెడ్ బోర్డు మెంబెర్ బానుక నర్మదా మల్లికార్జున్ తెలిపారు. స్థానిక బోయినిపల్లిలోని ఆరో వార్డులో ఏర్పాటు చేసిన హెూలీ వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొని సందడి చేశారు. బందు మిత్రులతో కలిసి ఆటపాటలకు స్టెప్స్ వేసి ఆకట్టుకున్నారు.అందరి జీవితాల్లో సకల సుఖశాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రతి ఫనిలో విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్తున్న డీఎస్పీని సన్మానించిన పాత్రికేయులు

ఎల్లారెడ్డి మార్చి 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డిలో గత రెండు సంవత్సరాల తొమ్మిది




నెలల పాటు డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులను శుక్రవారం స్థానిక పాత్రికేయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు అందించిన సేవలను వారు కొనియాడారు. వయోభేదం లేకుండా అందరిని ఆత్మీయంగా పలకరించే డీఎస్పీ శ్రీనివాసులు సేవలు మరోసారి వారు స్మరించుకున్నారు. తనను సన్మానించిన పాత్రికేయ మిత్రులకు బదిలీపై వెళ్తున్న డిఎస్పి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ఆకుల వెంకట్, గోనె శ్రీకాంత్, జక్కుల సంతోష్ కుమార్, బీసీ సంఘం జిల్లా నాయకులు చింతల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ హెూలీ హెూలీ.. రంగుల రంగేళి....

**- మండల వ్యాప్తంగా ఘనంగా హెూలీ పండుగ వేడుకలు...**

**- రకరకాల రంగులు పులుముకుంటూ ఆడి పాడిన యువత, మహిళలు, చిన్నారులు**



ఎల్లారెడ్డి మార్చ్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు, యువతులు, యువకులు, చిన్నారులు, రకరకాల రంగులు ఒకరికొకరు పులుముకుంటూ హెూలీ వేడుకల్లో మునిగి తేలారు. దీంతో ఏ వీధి చూసినా రంగులు పులుము కున్న చిన్నారుల, యువతీ, యువకుల ముఖాలే దర్శనమిచ్చాయి. చిన్నారులైతే రకరకాల రంగులను వాటర్ బాటిల్ లో నింపుకొని ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. మరికొందరు కోడిగుడ్లను తలలపై కొట్టుకుంటూ, నీళ్లను చల్లుకుంటూ రంగులు పులుము కుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు.



# పిచ్చుకల మనుగడ ప్రశ్నార్థకం?

హైదరాబాద్,
మార్చి 14 (ప్రజా కలం ప్రతినిధి)

నా బాల్యంలో ఉదయం నిద్ర లేవగానే పిచ్చుకల మధురమైన కిలకిల రావాలు, కిచకిచల గలగలలతో, కూజితాలతో ఒక అద్భుత దృశ్యం కళ్ళ ముందు కనపడేది. మొదట ప్రపంచ పిచ్చుకల దినోత్సవం 20 మార్చి 2010 న జరుపుకున్నారు. నేషనల్ ఫరెవర్ సొసైటీ ప్రపంచ పిచ్చుకల దినోత్సవం భారతదేశంలో జరుపుకునే కార్యక్రమాన్ని ప్రారంభించింది. నేచర్ ఫరెవర్ సొసైటీని భారతీయ పరిరక్షకుడు మహమ్మద్ దిలావర్ దీనిని స్థాపించారు. ఇది ఇంటి పిచ్చుకలను, సాధారణ పక్షులను రక్షించడమే దీని మొదటి ప్రాధాన్యత. భూమిపై సర్వవ్యాప్తంగా కనిపించే పక్షులలో ఒకటైన సాధారణ పిచ్చుక నేడు విలుప్త అంచున ఉన్నది. ఇంటి పిచ్చుక శాస్త్రీయ నామం "పాసర్ డొమెస్టికస్". ఇంటి పిచ్చుక జాతి ఆఫ్రికాలో ఉద్భవించినట్లుగా, ఇజ్రాయిల్ లోని ఒక గుహలో లక్ష సంవత్సరాల క్రితం శిలాజ అవక్షేప పొరల్లో పిచ్చుక అవశేషాలు కనపడబడినట్లుగా శాస్త్రీయ ఆధారం లభ్యమైనది. మానవుల పురాతన సహచరులలో ఇది కూడా ఒకటి. పిచ్చుక సర్వభక్షకి. పొలాల్లోని గింజలు, విత్తనాలు, కీటకాలు తింటూ ఇళ్ల చూర్లలో గూళ్ళు కట్టుకొని జీవనం కొనసాగిస్తాయి.

పిచ్చుకలు సామాజిక పక్షులు, కాలనీలలో గూళ్ళు కట్టుకొని మందలలో నివసిస్తాయి . పిచ్చుకలు మానవ ఆవాసాలతో బలమైన అనుబంధం కలిగి ఉన్నందున, ఇవి



గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో కూడా మనుగడ కొనసాగిస్తాయి. పిచ్చుక సగటు ఆయుర్దాయం నాలుగు నుండి ఐదు సంవత్సరాలు. పిచ్చుక సుమారు16 సెంటీమీటర్ల పొడవుతో 40 నుండి 50 గ్రాముల బరువు కలిగి ఉంటుంది. ఇవి నలుపు, తెలుపు, లేత గోధుమ, బూడిద రంగులు కలిగి ఉంటాయి. గంటకు సగటున సుమారు 45 కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయి మగపిచ్చుకలు గూళ్ళు నిర్మిస్తాయి.

పిచ్చుకలు కీటకాల జనాభాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషించి,అనేక రకాల తెగుళ్ల నియంత్రణకు దోహదపడతాయి. దీని ద్వారా పంట నాణ్యత, దిగుబడి అధికమై మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది . పిచ్చుకలు అంతరిం చిపోతే కీటకాల జనాభా పెరిగి,పంటలు చేతి కందకుండా పోయి తీవ్ర ఆహార కొరత సమస్యకు దారితీస్తుంది. పూర్వం చైనాలో పక్షుల సంఖ్యను నిర్మూలించడం వలన కీటకాల సంఖ్య పెరిగి తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడడం దీనికి ప్రత్యేక ఉదాహరణ. పిచ్చుకలు పర్యావరణ ఆరోగ్య సూచికలు, వీటి నష్టం వల్ల పర్యావరణ స్థిరత్వం క్షీణించిపోతుంది. ఇతర వన్యప్రాణుల జాతుల మనగడకు కూడా ముప్పు ఏర్పడుతుంది. పిచ్చుకల ద్వారా విత్తన వ్యాప్తి జరిగి వృక్షజాతి పెరిగి ఆహార వలయంలో సమతాస్థితి ఏర్పడుతుంది.

పిచ్చుకల క్షీణతకు అనేక కారణాలు తోడయ్యాయి. ప్రధానంగా ఆవాసాల క్షీణత, చెట్ల నరికివేత, రియల్ ఎస్టేట్, అధికమైన పురుగుమందుల వాడకం, రేడియేషన్, కాలుష్యం,వేగవంతమైన పట్టణీకరణ,పాత భవనాలు, ముళ్ళ పొదల వంటి సాంప్రదాయ గూడు ప్రదేశాలు అదృశ్యం కావడం వల్ల పిచ్చుకలు, పక్షులు వేగంగా అంతరించిపోతున్నాయి. పావురాల జనాభా పెరగడం వలన పట్టణాలలో పిచ్చుకలకు ఆహార కొరత తీవ్ర సమస్యగా మారింది.

కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కార్యక్రమాల ద్వారా పౌరులు తమ పరిసరాల్లో పక్షులకు అనుకూల ఆవాసాలు సృష్టించాలి. జీవ వైవిధ్య స్నేహపూర్వక అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అటవీ పద్ధతులు అమలు చేయాలి. ముళ్ళపొదలు ఏర్పాటు చేయాలి . పురుగుమందుల వాడకాన్ని తగ్గిస్తే జంతుజాలం పెరిగి పక్షులకు, పిచ్చుకలకు ఆహార అవసరం తీరుతుంది. పట్టణ ప్రాంతాల్లో పిచ్చుకలకు పచ్చని ప్రదేశాలు సృష్టించడం,గూడు పెట్టెలను ఏర్పాటు చేయడం, నీటి వసతులు , పక్షి ఫీడర్లు ఏర్పాటు చేయడం వంటి ప్రాజెక్టులు చేపట్టాలి. ప్రతి సంవత్సరం మార్చి 20న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం గురించి అవగా హన పెంచడానికి పాఠశాలలు, కళాశాలలు, వివిధ ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలు దీనిపై అవగాహన శిబిరాలు నిర్వహించి వాటిని కాపాడటానికి కృషి చేస్తాయి. మన ఇంటి తోటలోకి పిచ్చుకలను తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలి. "చికిత్స కంటే నివారణ ఉత్తమం" గా పక్షుల కిలకిల రావాలు రాబోయే తరాలు ఆస్వాదించాలని కోరుకుం దాం.



వెంకటరమణ గిలకత్తుల.
9866878769.

# ఎస్.ఎస్.డికి మహిళ ప్రెసిడెంట్ గా నియామకం

## అంబేడ్కరైట్ ఉద్యమంలో నూతన అధ్యయనం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 14:

అంబేడ్కరైట్ ఆలోచనపరురాలైన రమణ కుమారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమతా సైనిక్ దళ్ (ఎస్.ఎస్.డి) మహిళా విభాగ అధ్యక్షురాలిగా విజయవాడ ప్రెస్ క్లబ్లో శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఏపీ భారతీయ బౌద్ధ మహాసభ, ఎస్.ఎస్.డి రాష్ట్ర అధ్యక్షులైన బేతాళ సుదర్శనం, ప్రధాన కార్యదర్శి యారం శ్యామ్ కుమార్ సంతకాలతో వారికి సంఘం సభ్యత్వమిచ్చి, ఎస్.ఎస్.డి బాధ్యతలు అప్పజెప్పారు. సమాజంలో సమానత్వం, సమన్యాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న ఎస్.ఎస్.డి ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగానికి రమణ కుమారిని అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానంగా సమాజంలో సర్వ స్త్రీజాతి హక్కులను కాపాడడం, అంబేద్కర్ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయడం, స్త్రీల సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన వాటా అవకాశాలను కల్పించేందుకు ఆమె శ్రమించనున్నారని ఈ సందర్భంగా వారు తెల్పారు. ఈశుభ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమణ మాట్లాడుతూ తమకు అప్పజెప్పిన మహిళ విభాగాన్ని బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని, స్త్రీజాతికి ఇంత పెద్ద గౌరవం బాధ్యత ఇచ్చినందుకు పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెల్పారు. అయితే ఏపీ వ్యాప్తంగా మహిళలకు అన్యాయాన్ని దోపిడీని ఎదుర్కొనే ధైర్యాన్ని కల్పించేందుకు ముందుండి నాయకత్వం వహిస్తానని ఆమె అన్నారు. ఈ మేరకు ఎస్.ఎస్.డి సభ్యులు, కార్యకర్తలు, మద్దతుదారులు రమణకు అభినందనల వర్షం కురిపించారు.



# సాహిత్యవేత్తలను అవమానిస్తే తాము సహించం

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 14:

ఇటీవల ఓ సందర్భంలో సెన్సార్ బోర్డు డైరెక్టర్ మాట్లాడుతూ "ఎవరు ఈ నాందేవ్ దసాల్?" అంటూ అవమానించిన విషయం తెల్సిందే. దానికి విరుద్ధంగా ముంబైలోని ప్రఖ్యాత కవులు రచయితలు నిరసన తెల్పుతూ గోరేగావ్ లోని కేశవగోరే ఎం. ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆడిటోరియంలో సభ నిర్వహించారు. ప్రఖ్యాత కవులు, రచయితలైన శంభాజీ భగత్, నీర్జా, డాక్టర్ ప్రజ్ఞా దయా పవార్, చిన్మయి సుమిత్, మందర్ ఫాన్సే, హేమంత్ ధోమ్, కైలాస్ వాఘ్మారే, అక్షయ్ షింపి, దీపక్ రాజాధ్యక్ష, యువరాజ్ మోహితే పాల్గొన్నారు. "ఎవరు ఈ నాందేవ్ దసాల్?" అనేది మాత్రమే ప్రశ్న కాదు. ప్రత్యామ్నాయ సాహిత్యం ద్వారా వ్యవస్థకు వ్యతిరేకంగా సాంస్కృతిక తిరుగుబాటులో నిమగ్నమైన వారందరిపై ఉందని వక్తలు అన్నారు. ఇటీవల ప్రజల్లో మత ఛాందసత్వం, ద్వేషం బాగా పెరిగిందని సాహిత్యవేత్తలు ఆవేదన చెందారు. మనువాదులు నాందేవ్ యేకాదు ప్రగతిశీల శక్తులను వ్యక్తులను వికృతీకరించడానికి క్రమబద్ధమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారని, కవులు రచయితలను కూడా దానిలోకి లాగుతున్నారని ఆక్రోశాన్ని వ్యక్తపర్చారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, దళితవిప్లవ కవిగా నాందేవ్ ప్రపంచ సాహిత్య రంగాన్ని



తుఫానులా తాకిన, తన అపూర్వ కవిత్వాలతో మొత్తం సాహిత్య ప్రపంచాన్ని కదిలించిన, స్టీరియోటైప్లను ధిక్కరించి, తిరుగుబాటుతో కొత్త విప్లవాన్ని సృష్టించిన కవియని కీర్తించారు. ఆయన కవితల్ని ఆలపించారు. భారీ సంఖ్యలో యువత, మహిళ, సీనియర్ల నుంచి అఖండ స్పందన చేకూరింది. వచ్చే రోజుల్లో మహారాష్ట్రంతటా ఇటువంటి సభలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# హోలీ ఆనందాల కేళి

## జీవితం రంగుల మయం



కంటోన్మెంట్ మార్చ్ 14 ప్రజాకలం ప్రతినిధి..

పండగా ఏదైనా మాజీ మంత్రి మల్లా రెడ్డి సందడి ఏమాత్రం తగ్గదు. తనదైన స్టయిల్ లో తీన్ మార్ స్టెప్పులు వేయడం, సరదాగా గడపడం అయన సొంతం. రంగుల హోలీలో అయన చేసిన సందడి అందరిని ఆకట్టుకుంది. కంటోన్మెంట్ బోయిని పల్లిలో మల్లా రెడ్డి ఇంటివద్ద హోలీ పండుగ వేడుకలు అంబరాన్ని తాకాయి. వేడుకల్లో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు హోలీ సంబరాల్లో పాల్గొని ఆనందాన్ని పంచారు. చిన్న పిల్లలతో కలిసి నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. దేశ ప్రజలు సుఖశాంతులతో హోలీ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తన చిన్ననాటి నుండి హోలీ సంబరాలు గొప్పగా జరుపుకుంటూ, సందడి అనవాయితిగా వస్తుందన్నారు. చేస్తామని అన్నారు. రాబోయే సంవత్సరంలో 50వ గోల్డెన్ జూబ్లీ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుతామని ఆశా భావం వ్యక్తం చేశారు.

**జీవితం రంగులమయం: ఎమ్మెల్యే**

**హోలీలో ప్రకృతిలో లభించే రంగులు వాడాలని స్పష్టం చేశారు మల్రి రాజశేఖర్ రెడ్డి.**

రంగుల ప్రపంచంగా జీవితాలు సాగాలని ఆకాంక్షించారు. బోయినిపల్లిలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన హోలీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా మామ ఇంట్లో హోలీ పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హోలీ సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది అని, రసాయనాలతో కూడిన రంగులు వినియోగిస్తే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. ప్రకృతిలో లభించే రంగులను మాత్రమే హోలీలో వినియోగించా లని పేర్కొన్నారు. ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు టింకు గౌడ్, టీ ఎన్ శ్రీనివాస్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు



## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గు, సిగ్గు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియ జేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీ లను అమలు పరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ మహామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని హేద్దేవా చేశారు.

ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో ఘనంగా హోలీ వేడుకలు



శామీర్ పేట / మార్చి 14 ( ప్రజా కలం ప్రతినిధి) :

ఎంతో ఆనందోత్సవాలతో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తూంకుంట మున్సిపల్, శామీర్ పేట మండలం, మూడు చింతలపల్లి మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు, యువకులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా రంగులు చల్లుకొని హోలీ పండుగ వేడుకలను నిర్వహించారు.

చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకొని కేరింతలు కొడుతూ, పరుగులు తీస్తూ ఉత్సాహంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రాత్రి ఎంతో ఉత్సాహంగా హోలీ పౌర్ణమి పురస్కరించుకొని యువకులు పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ, గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా కామ దహనంలో నిర్వహించారు.

## హోలీ ఆనందకేలి



హైదరాబాద్, మార్చ్14, (ప్రజా కలం ప్రతినిధి)

హోలీ పండగ ఒక ఆనంద కేలి అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా రామ్ నగర్ లోని వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులు, చిన్నారులు, పార్టీ కార్యకర్తలతో కలిపి నగేష్ ముదిరాజ్ పండగ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగ అనేది రంగుల పండుగ అని అందరికీ కూడా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ శుభ సందర్భాన అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను తెలిపారు .

## హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాస్ డ్యాన్స్..



**తుర్కపల్లి, మార్చి 14(ప్రజాకలం ప్రతినిధి)**

హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండా లో గిరిజన మహిళలు ,యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు గిరిజన మహిళలు రంగులు పూశారు. అలాగే, మహిళతో కలిసి మాస్ డ్యాన్స్ చేశారు. డప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక, తనదైన శైలిలో స్టేప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు. కులం ,మతం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనే వేడుక హోలీ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, నాయకులు దేవరుప్పల ఐలయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రాజారాం నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పనగట్ల సుదర్శన్, వల్లపు రమేష్, రామగౌని వెంకటేష్ గౌడ్, పట్టు నాయక్ ,డొంకని వెంకటేష్, నిఖిల్ గౌడ్, పాంగల బాలకృష్ణ, ఎరుకల వెంకటేష్ గౌడ్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : థామస్ రెడ్డి



శామీర్ పేట / మార్చి 14 ( ప్రజా కలం ప్రతినిధి) :

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే సమ్మె తప్పదని ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం శామీర్ పేట మండలం హకీం పేట ఆర్టీసీ డిపో వద్ద డిపో జేఏసీ ఆధ్వర్యంలో గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ రెడ్డి మాట్లాడుతూ.....ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసి ఆర్టీసీ డ్రైవర్ల చే నడిపించాలన్నారు. రెండు పీఆర్సీలు ఇవ్వాలని, పని గంటలు తగ్గించాలని, యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరించాలని పలు రకాల సమస్యల పైన 21 డిమాండ్లతో ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ జేఏసీ ఎప్పుడు పిలిపిస్తే అప్పుడు ఉద్యోగులందరూ సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, ఎన్ఎంయు వల్లూరి బాబు, కార్మిక పరిషత్ యాదగిరి, డిపో జేఏసీ నాయకులు బాలరాజు, గోపు శ్రీనివాస్, రామచందర్, రమేష్, సుగుణ చారి, రాజేందర్, నాగరాజు, ఎండి ఇబ్రహీం, పద్మ, వినోద, నాగమణి, సునీత, సుజాత, తిరుపతమ్మ, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com